ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 05, డిసెంబర్ 2022 | 16 పేజీలు



9లో...

## ఓటరు నమోదును తనిఖీ చేసిన కలెక్టర్

బడుల్లో భగీరథ నీళ్లు..

# బంద్

### తాగు నీటికి అల్లాడుతున్న విద్యార్థులు

- -భోజనానికి ఇంటి నుంచి నీళ్ల బాటిళ్లు తెచ్చుకుంటున్న విద్యార్థులు
- -పర్యవేక్షించని ఉన్నతాధికారులు
- -ఆలంకార ప్రాయంగా భగీరథ నల్లాలు
- -గ్రామపంచాయతీ ట్యాంక్ నుంచి నీళ్ల సరఫరా
- -వాటిని తాగమంటున్న విద్యార్థులు
- -కొన్ని బడులకు పంచాయతీ నీళ్లు కూడా సరఫరా లేదు



విద్యా విభాగం, ఖమ్మం, ప్రభాతవార్త:
నడిరోడ్డు మీద నీళ్ల కోసం బిందెతో ఒక్క ఆడపడుచు కూడా కనిపించకుండా బంగారు తెలంగాణ



2లో..



2లో...

మావోయిస్టుల పేరుతో వచ్చిన తప్పుడు లేఖను ఖండిస్తున్నాం
మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

ద్రోహులకు..

# శిక్ష తప్పదు

చర్ల, ప్రభాతవార్త :
ఈ నెల 1వ తేదీన ప్రజాద్రోహులు, ఇన్‌ఫార్మర్‌లు కబడ్దార్ అంటూ వివిధ రాజకీయ, కొందరు వ్యక్తులను హెచ్చరిస్తూ మావోయిస్టు పార్టీ పేరుతో లేఖ వచ్చిందని, ఆ లేఖకు మావోయిస్టు పార్టీకి ఎటువంటి సంబంధం లేదని మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ ఆదివారం పత్రికలకు ఓ లేఖ విడుదల చేశారు. గురువారం మావోయిస్టు రాష్ట్ర కమిటీ పేరుతో ములుగు జిల్లా ఏటూరునాగారం, వెంకటాపురం మండలాలకు చెందిన రాజకీయ పార్టీ నేతలు,



కొందరు వ్యక్తులపై మావోయిస్టుల పేరుతో లేఖ విడుదల అవ్వడం సంచలనం కలిగించింది. పిఎల్‌జీఏ వారోత్సవాలలో వారిని శిక్షిస్తామని వార్త రావడంతో ఆయా పార్టీలకు చెందిన వ్యక్తులు ఆందోళన చెందారు. మావోయిస్టుల రాష్ట్ర కమిటీ పేరుతో లేఖ

# సత్యబాబు... మాస్టారు

- జాతీయ స్థాయిలో రాణిస్తున్న గూడెం ఆణిముత్యం
- క్రీడాకారులకు ఫ్రీ కోచింగ్...
- 2013 నుంచి కోచింగ్ ప్రారంభం



కొత్తగూడెం స్పోర్ట్స్, ప్రభాతవార్త:
ప్రత్యర్థికి బాక్సింగ్ రింగులో చుక్కలు చూపించి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణిస్తున్నారు కొత్తగూడెం క్రీడాకారుడు గుత్తుల సత్యబాబు. ఆర్మీలో ఉద్యోగి అయిన మేనబావ బాక్సింగ్ ద్వారానే ఉద్యోగం సాధించడం సత్యబాబును ఆలోచింపజేసింది. బాక్సింగ్ నేర్చుకోవాలనే కోరికతో బండారి ఎల్లయ్య అనే బాక్సింగ్ గురువు వద్ద శిక్షణకు వెళ్లాడు. 2000 సంవత్సరంలో మొదలైన బాక్సింగ్ ప్రస్థానం ఇప్పటికీ కొనసాగుతోంది. పనిలో పనిగా స్థానిక యువతకు శిక్షణ కూడా ఇస్తున్నాడు. సత్యబాబు బాల్యం మొత్తం కొత్తగూడెంలోనే సాగింది. త్రిమూర్తులు, లక్ష్మీ దంపతుల ఏకైక సంతానమైన సత్యబాబు డిగ్రీ తర్వాత పీజీ కోసం హైదరాబాద్ వెళ్లాడు. అనంతరం బీపీఈడీ మహారాష్ట్రలో





2లో...




8లో...

## మణుగూరు మున్సిపాలిటీలో చెత్త ఆటోలు మాయం

-అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న స్థానికులు

## భద్రాచలంలో క్రికెట్ క్రీడా సంబురాలు



16లో...

- -27వ వసంతంలో అడుగుపెడుతున్న నెహ్రూ కప్పు
- -ఈ సారి తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం ప్రైజ్ మనీ

## విద్యావ్యవస్థలో మార్పురావాలి

- - ఉపాధ్యాయులంటే మేధావులు
- - యూటీఎఫ్ జిల్లా మహాసభల్లో ప్రభుత్వవిప్ రేగా
- -విద్య ఖరీదైన సరుకుగా మారింది
- - ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి
- - ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

16లో...

# బడుల్లో భగీరథ నీళ్లు బంద్

(మొదటి పేజీ తరువాయి..)

కావాలని కలలు కన్న చేసిన సీఎం కేసీఆర్. తెలంగాణ వచ్చాక ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు అందించేందుకు శ్రీకారం చుట్టారు. ఊరూరా వాటర్ ట్యాంక్‌లు నిర్మించి,పైపు లైన్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు పనులు చేపట్టారు.వీటితో పాటుగా సర్కారు బడులకు సైతం భగీరథ నీళ్లు సరఫరా చేయాలని, ప్రభుత్వం నిర్ణయం సంకల్పించింది. కానీ ఆ దిశగా నిర్మాణం పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికి, క్షేత్రస్థాయిలో నీళ్ల సరఫరా చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించారు.

పైప్ లైన్‌లు వేసి, నల్లాలు వేసి వదిలిపెట్టారు. ఆవికాస్త నిరుపయోగంగా మారి పని రాకుండా పోయాయి. కొన్ని పాఠశాలల్లో పైపు సైతం ధ్వంసం కూడా అయ్యాయి.ఆ నిర్లక్ష్యం కాస్త విద్యార్థులకు శాపంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యహ్న భోజనం చేసేందుకు భగీరథ నీళ్లు సరఫరా చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది.మిషన్ భగరీథ నీళ్లు రాకపోవడంతో గత్యంతరం లేక విద్యార్థులు ఇంటి నుంచి వాటర్ బాటిళ్లు వెంట తీసుకవస్తున్నారు. మధ్యాహ్న భోజనంకు విద్యార్థులకు తెచ్చుకునే నీళ్లతో దహం తీర్చుకుంటున్నారు.

కొన్ని పాఠశాలకు మిషన్ భగీరథ నల్లాల కనెక్షన్ ఉన్నప్పటికి, వాటి ద్వారా నీళ్లు రాకపోవడంతో అవికాస్త నిరుపయోగంగా మారాయి. కానీ గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ నుంచి గతంలో ఇచ్చిన కనెక్షన్ ద్వారానే నీళ్ల సరఫరా చేస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆ నీళ్లు తాగనీయకుండా ఇంటి నుంచే వాటర్ బాటిళ్లను పంపిస్తున్నారు.

పలుమార్లు మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేయాలని అధికారుల దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.కొన్ని పాఠశాలలకు నీళ్లు వచ్చినప్పటికి సమయపాలన లేకపోవడంతో విద్యార్థులు ఆ నీళ్లను వినియోగించుకునేలా వీలులేకుండా పోతుంది. మిషన్ భగీరథ నీళ్లు నిల్వ చేసేందుకు సంపులు ఉండాల్సి ఉండగా, వాటిని నిర్మించేందుకు అధికారులు,పాలకులు ముందుకు రావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా విద్యార్థులకు స్వచ్ఛమైనా నీళ్లను అందించి,వారి ఆరోగ్య పరిరక్షణకు పెద్ద పీట వేయాలనీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ద్రోహులకు శిక్ష తప్పదు

(మొదటి పేజీ తరువాయి..)

రావడంతో అటు ప్రభుత్వంలోను, అదికార పార్టీ నేతల్లో కొంత ఆందోళన కలిగించే అంశంగా మారింది. తాజాగా జగన్ పేరిట లేఖ రావడంతో టార్గెట్ అయిన వ్యక్తులు ఉపశమనం పొందారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ జగన్ పేరుతో విడుదల అయిన లేఖలో అంశం ఇలా ఉంది. కొంతమంది స్వార్థపరులు తమ స్వప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీని తప్పుదోవ పట్టిస్తున్నారని, గురువారం వెలువడిన ప్రకటన మావోయిస్టు పార్టీకి ఎలాంటి సంబందం లేదని అన్నారు. ఏదైనా సమస్యపైన కానీ, వ్యక్తుల పైన కానీ ప్రకటన ఇవ్వాలనుకుంటే రాష్ట్ర కమిటీకి సంబంధం ఉండదని ఆయా ప్రాంతాలలో ఉన్న జిల్లా, డివిజన్ కమిటీలే బాధ్యత చూసుకుంటాయని తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా ఏ కమిటీల ప్రకటనలు ఇవ్వాలనేది పార్టీకి ఒక విధానం అంటూ ఉంటుందని, విధానాలకు విరూద్ధంగా కమిటీలు ప్రకటనలను ఇవ్వవని అన్నారు.

ఇటువంటి తప్పుడు ప్రకటనలను ప్రజలెవ్వరూ నమ్మవద్దని, మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది.

# కోరెగడ్డ రైతులను ఆదుకోవాలి

-ప్రభుత్వ విధానాలకు
వ్యతిరేకంగా పోరాడండి .. ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :**
సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కోరెగడ్డ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా చేస్తున్న ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం, అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో డిమాండ్ చేశారు. రెవెన్యూ రికార్డుల్లో కోరెగడ్డ భూములు లేకుండా ప్రభుత్వం తప్పుడు విధానాలు అవలంభించిందని, కొన్నెండ్లుగా ఓట్లు వేయించుకున్న రాజకీయ నాయకులు రైతుల గోడు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కోరెగడ్డ రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీతమ్మసాగర్ కరకట్ట పనులు అడ్డుకోవాలని రైతులకు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. నిర్వాసితుల సమస్యలను పరిష్కారం చేసే వరకు పోరాడాలన్నారు. ప్రజల నుంచి ఎలాంటి డిమాండ్ లేని కొత్తకొత్త ప్రాజెక్టులు ప్రభుత్వం కడుతుందని, దీని వెనుక ఆంతర్యం దోపిడి తప్ప ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై అనేక భారీ ప్రాజెక్టులు, ఆనకట్టలు నిర్మిస్తుందని, సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారుల ప్రయోజనాలు కేసిఆర్ కమీషన్‌ల కోసమే ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా దుమ్ముగూడెం వద్ద సుమారు రూ.3వేలకోట్ల వ్యయంతో చేపట్టిన సీతమ్మసాగర్ ప్రాజెక్టులో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 10 గ్రామపంచాయతీలకు చెందిన సుమారు 2వేల కుటుంబాలకు చెందిన 27 వేల ఎకరాల పంట భూమి కోల్పోతుందని అన్నారు. భూ నిర్వాసితులు కూలీలుగా మారే పరిస్థితి ఎదురవుతుందని అన్నారు. పాలేరులుగా వెట్టి చాకిరి చేస్తూ జీవనం సాగితున్న గిరిజన, గిరిజనేతర దళితుల సాగులో ఉన్న భూములకు ఎలాంటి హక్కు లేకుండా చేసిన ప్రభుత్వం ఇదే ప్రాంతంలో ఉన్న పెత్తందారులు, భూస్వాములకు మాత్రం భూమిపై హక్కు కల్పించిందని అన్నారు. లంక భూములను నమ్ముకుని లింగాల, గొమ్ముగూడెం, గాంధీనగరం, ఉమ్మిడారం, తేగడ, కలివేరు, దండుపేట, లింగాపురం, గొంపెల్లి, కళంగుంపు, మొగళ్ళపల్లి, జీ.పీ.పల్లి, వీరాపురం, చీమలపాడు, కొమ్ముారు, విజయపూర్‌కాలనీ గ్రామాలకు చెందిన అనేక కుటుంబాలు పిల్లాపాపలతో లంక భూములను సాగుచేసుకుటుంటన్నారని అన్నారు. ఇలాంటి భూములకు ఇప్పటి వరకు హక్కు పత్రాలు ఇవ్వకుండా ప్రభుత్వ విధానాల వల్ల వాళ్ళు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం అవలంభించిన ఈ విధానాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయే నిర్వాసితులకు భూసర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కోరెగడ్డ ప్రజలారా మీకు మద్దతుగా నిలబడని రాజకీయ పార్టీలు, నాయకులు ఉంటే వారిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆజాద్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొని ఉంది.

## కాలేజీ డబ్బులు కొట్టేసిన వారిపై ఫిర్యాదు

- కొట్టేసిన వారి వల్ల ప్రాణహాని ఉంది
- పోలీసులను ఆశ్రయించిన మాన్విత కాలేజీ కరస్పాండెంట్

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:**
మండలంలోని శ్రీమాన్విత డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శివప్రసాద్, క్లర్క్‌గా పనిచేస్తున్న కనకరాజులు కలిసి తమ కాలేజీ యాజమాన్యానికి తెలియకుండానే డబ్బులు కొట్టేసిన ఘటనపై శ్రీమాన్విత డిగ్రీ కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ సుబ్బారావు లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్ష్మీదేవిపల్లిలో ఉన్న ఏపీజీవీబీ బ్యాంకులో మా డిగ్రీ కాలేజీ పేరు మీద అకౌంట్ నంబర్ : 73176421552తో ఖాతా తెరిచి మా కాలేజీకి సంబంధించిన రూ.38,66,040 డబ్బులు కాజేశారని, వారి ఆధీనంలో ఉన్న మా కాలేజీకి సంబంధించిన లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇప్పిస్తే వారు చేసిన మరికొన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని, తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మా కాలేజీకి సంబంధించిన బ్యాంకు ఖాతా ఐవోబీ కొత్తగూడెంలో అకౌంట్ నంబర్ 046482000001277 మీద నిర్వహిస్తున్నామని, గత కొంత కాలం నుంచి ఈ ఖాతా లో డబ్బులు పడకపోవడంతో మా కాలేజీ ప్రిన్సిపాల్, క్లర్క్‌ని ప్రశ్నించగా మాకు తెలియదని చెప్పారని, అప్పుడు మేమే కాలేజీ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇవ్వమని అడుగగా అది అంతా సీక్రెట్, అది ప్రిన్సిపాల్‌కు సంబంధించిందని ఇవ్వలేదన్నారు. అనుమానం వచ్చి విచారించగా డబ్బులు కాజేసినట్లు తెలిసిందని, సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే సదరు ప్రిన్సిపాల్, క్లర్క్ తనను బెదిరించి కొట్టి చంపుతామని భయపెట్టారని, వారి నుంచి తనకు ప్రాణ హాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని కోరారు.

**- విచారణ జరుపుతున్నాం : ఎస్సై ప్రవీణ్**

ఈ కేసు వ్యవహారంలో కరస్పాండెంట్ సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేస్తున్నాం. పది రోజులు అయింది కంప్లైంట్ ఇచ్చి. అయితే ఇరువురు వారి వాదనలు చెప్పారు. బ్యాంకు అకౌంట్ మార్చుకున్నారని చెప్తున్నారు. అయితే 2021లోనే బ్యాంకు అకౌంట్‌ను మార్చారని అవతలి వారు చెప్తున్నారు.

– శివప్రసాద్ వివరణ ఇస్తూ... 2017లో కాలేజీని తీసుకున్నాం. ఎస్సై గారి ముందు మాట్లాడుకున్నాం. నా వద్ద ఉన్న డాక్యుమెంట్లు అన్ని చూపించాం. ఇది జరిగి కూడా వారం అవుతోంది. బిల్డింగ్‌కు సంబంధించిన రెంట్‌తోనే సదరు సుబ్బారావుకు సంబంధం ఉంది. లీగల్ అగ్రిమెంట్లు మొత్తం నాకే చెందుతాయి. నేను మాత్రం క్లియర్‌గానే ఉన్నాను.

# సత్యబాబు... మాస్టారు...

(మొదటి పేజీ తరువాయి..)



పూర్తి చేశాడు. 2000 నుంచి 2013 వరకు బాక్సింగ్‌లో శిక్షణ తీసుకున్నాడు. సింగరేణి సంస్థ సహకారంతో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలోనే బాక్సింగ్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాడు. సింగరేణి యాజమాన్యం ప్రోత్సహిస్తున్నట్లే ప్రభుత్వం కూడా సహకరిస్తే బాక్సింగ్‌కు మేలు చేసినట్లువుతంది.

**- సౌకర్యాలు కల్పిస్తే... మరిన్ని పతకాలు...**

ప్రభుత్వ క్రీడల కోసం ఎన్నో ప్యాకేజీలు ప్రవేశపెడుతుందని, కానీ క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. బాక్సింగ్‌కు శిక్షణ ఇవ్వడానికి మెరుగైన సౌకర్యాలు లేకపోవడంతో శిక్షణ తీసుకునే క్రీడా కుసుమాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సత్యబాబు తెలిపారు. ప్రభుత్వ సహకారం అందిస్తే మరిన్ని పతకాల పంట పండే అవకాశం కొత్తగూడెం బాక్సింగ్ క్రీడాకారులకు ఉంది. పాలకులు, అధికారులు క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తామని, క్రీడాకారులకు అండగా ఉంటామని చెప్తున్న అవి మాటలకే పరిమితమవుతున్నాయి. జాతీయ స్థాయిలో రాణించినా గుర్తింపు రావడం లేదని సత్యబాబు తెలిపారు.

**- గురు... సత్యబాబు సాధించిన పతకాలు...**

2004లో వైజాగ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ సబ్ జూనియర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించి తన విజయ ప్రస్థానం మొదలు పెట్టాడు. 2005లో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ విభాగంలో మూడో స్థానం (బ్రాంజ్ మెడల్) సాధించాడు. 2006లో నిజామాబాద్‌లో జరిగిన సీనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. విశ్వవిద్యాలయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో 2005, 2006, 2007 సంవత్సరాల్లో హ్యాట్రిక్ సాధించి ఔరా అనిపించుకున్నాడు. 2016లో వైజాగ్‌లో జరిగిన ఓపెన్ నేషనల్ బాక్సింగ్ పోటీల్లో తృతీయ స్థానం సాధించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఆయన శిక్షణ ఇస్తున్న వారికి కూడా చాలా పతకాలు వచ్చాయి.

**- సింగరేణి సహకారంతో శిక్షకుడు...**

2013 నుంచి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సత్యబాబు బాక్సింగ్ శిక్షణ ఇస్తున్నారు. సత్యబాబు వద్ద బాక్సింగ్ ఓనమాలు నేర్చుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించిన కొత్తగూడెం ఆణిముత్యాలు సాయితేజ, ప్రకాష్ బంగారు పతకం, జి.హేమర్ నాయక్ బంగారు పతకం, జి.రోహిత్, ఎన్.సాయి సౌరబ్, ఎన్.తేజ, ప్రకాస్, బి.వర్షిత్ వెండి పతకాలు సాధించారు. సత్యబాబు శిక్షకుడిగా పైక బాక్సింగ్ పోటీల్లో 52కిలోల విభాగంలో రోహిత్, 57 కేజీల విభాగంలో వంశీకృష్ణ, 70 కేజీల విభాగంలో తేజ ప్రకాష్, 62 కేజీల విభాగంలో నాగదుర్గలు కాంస్య పతకాలు సాధించారు. అమెచ్యూర్ అసోసియేషన్ క్రీడల్లో బి.వర్షిత్, డి.నాగదుర్గ వెండి పతకాలు సాధించి గురుదక్షిణగా అందించారు. 30 నుంచి 40 మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. 2018-19లో ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు 20 మంది నేషనల్స్ ఆడారు. 10 గోల్డ్, 5 సిల్వర్, 3 బ్రాంజ్ మెడల్స్ వచ్చాయి. హేమంత్ నాయక్ ఐదు సార్లు నేషనల్స్‌లో ఆడారు. ఇద్దరు క్రీడాకారులు ఆలిండియా స్థాయి పోటీల్లో ఆడారు.

**- వృత్తి.. ప్రవృత్తి...**

సత్యబాబు మాస్టారు వృత్తికి... ప్రవృత్తికి చాలా తేడానే ఉంది. ఆయన ప్రవృత్తిగా కిక్ బాక్సింగ్ కోచింగ్ ఇస్తున్నారు. వృత్తిగా పోస్టాఫీస్ సెంటర్‌లో కొబ్బరిబోండాల షాపును నిర్వహించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో విద్యార్థులకు బాక్సింగ్ కోచింగ్ ఇస్తున్నారు. ఇప్పటి వరకు సత్యబాబు మాస్టారు వద్ద శిక్షణ తీసుకున్న వారిలో ఇద్దరు ఆర్మీలో ఉద్యోగం సాధించారు. బాక్సింగ్ సర్టిఫికెట్‌తోనే పవన్, సతీస్‌లు కొలువు సాధించారు. 2017లో ఒకరికి, 2020లో లాక్‌డౌన్‌కు ముందు ఉద్యోగాలు పొందారు. ఉత్తమ కోచ్‌గా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందించారు.

**- ఎవరికైనా ఫ్రీ కోచింగ్ ఇస్తున్నా : సత్యబాబు, కోచ్, కొత్తగూడెం**

నేను 2013 నుంచి కోచింగ్‌ని స్టార్ట్ చేశాను. డైలీ కోచింగ్ ఇస్తున్నాం. సింగరేణి ఆధ్వర్యంలో అందించే సమ్మర్ కోచింగ్ క్యాంపులో కూడా కోచింగ్ ఇస్తున్నాం. రెగ్యులర్‌గా ఫ్రీగానే ఇస్తున్నాం. ప్రతీ రోజు కోచింగ్ ఇస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు బాక్సింగ్ ప్రాక్టీస్ ఇస్తారు. 2008 నుంచి 2010 వరకు ఎంబీఏ, 2012 నుంచి 2013 బీపీఈడీ కోర్స్ చేశారు. 2005 నుంచి 2008 వరకు యూనివర్సిటీలో బాక్సింగ్‌లో మూడు సార్లు సిల్వర్ మెడల్ సాధించారు. నేను బాక్సింగ్ కోచింగ్ ఇవ్వడం మే నెలలో 2013 నుంచి బాక్సింగ్ సమ్మర్ కోచింగ్‌తో స్టార్ట్ చేశాను. ఈ సారి నుంచే అడ్మీషన్లు తీసుకుంటున్నాను. ఒక్క రూపాయి ఫీజు వసూలు చేయను. అడ్మీషన్ తీసుకోవడం వల్ల అందరూ రెగ్యులర్‌గా హాజరయ్యే వీలుంది.

# తెలంగాణా ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులతో భాగస్వామ్యం కల్పించండి



**ఖమ్మం, ప్రభాతవార్త**

ప్రభుత్వ వివిధ శాఖల్లో నియమిస్తున్న నామినేటెడ్ పదవుల్లో తెలంగాణా మలిదశ ఉద్యమకారులను నియమించి వారిని కూడా సమాజసేవలో భాగస్వామ్యం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం చైర్మన్ చీమ శ్రీనివాస్ కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ప్రతిపాదన చేశారని ఉమ్మడి జిల్లా నుంచి సమావేశానికి హాజరైన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా కన్వీనర్ డాక్టర్ కె.వి.కృష్ణారావు తెలిపారు. ఆదివారం విస్తృత సమావేశానికి ఉమ్మడి జిల్లా నుంచి భారీ సంఖ్యలో వివిధ హోదాల్లో పని చేస్తున్న నాయకులు కృష్ణారావు నాయకత్వంలో తరలివెళ్ళారు. ఈ సమావేశంలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు తెలిపారు. 2023 మార్చి నెలలో భారీ ఎత్తున ఛలో ఇందిరా పార్క్ చేపట్టాలని తీర్మానించినట్లు తెలిపారు ఇందుకోసం కమిటీ నియమించుకొని ఇందులో అన్నివర్గాల వారిని భాగస్వామ్యం చేస్తామన్నారు. ఉద్యమకాలంలో పాల్గొన్న ఉద్యోగులు, మేధావులు, వ్యాపారవర్గాలు, బడుగు బలహీనవర్గాల ప్రతినిధులను కలిసి మద్దతు కోరాలని తీర్మానించినట్లు తెలిపారు. అలాగే మహిళా కమిటీని నియమించుకోవాలని తీర్మానించామన్నారు. దీని ద్వారా ప్రతి జిల్లాలో మహిళా కమిటీలు ఏర్పాటు అవుతాయన్నారు. దళిత, గిరిజన, డబుల్ రూమ్స్ విషయంలో అనేక మంది దళారులు ప్రవేశం చేసిన అర్హులైన వారికి దక్కకుండా పక్క దారి పట్టించారని, ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలను గమనించి అర్హులకు ఇవ్వాలని, మలిదశ ఉద్యమకారులకు 20 శాతం కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశానికి ఫోరం రాష్ట్ర నాయకులు భూక్యా రాంబాబునాయక్, నెలపల్లి వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్‌నాయక్, దొంతు నరసింహారావు, బచ్చు రమణ, బానోత్ బన్రదునాయక్, గుంట్రు నరసయ్య, శ్రావణబోయిన నర్సయ్య తదితరులు వెళ్ళారు.

# తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలి



**తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 4**

భారతీయ జనతా పార్టీని సత్తుపల్లి నియోజకవర్గంలో గెలిపించటమే ధ్యేయంగా పనిచేయాలని బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి కనకాల వెంకట రామయ్య అన్నారు నియోజకవర్గ పర్యటనలో భాగంగా బిజెపి తల్లాడ మండల కమిటి అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రోజు రోజుకు బిజెపి ఆదరణ పెరుగుతుందని అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ఎన్నో ఆశలు, ఆశయాలతో నీళ్ల నిదులు నియామకాలతో ఏర్పడిన తెలంగాణలో గత 8 సంవత్సర కాలం నుండి ఈ ప్రభుత్వం ఆనాటి ఉద్యమ స్పూర్తిని మరించి కేవలం వారి వ్యక్తిగత ఆపేక్షతను చూపుతూ కేవలం కుటుంబపార్టీగానే అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు, నియోకవర్గ కన్వీనర్ భాస్కర్ని వీరంరాజు, జిల్లా కార్యదర్శులు నాయుడు రాఘవరావు, మున్నా, మిత్రా జిల్లా కో ఆపరేటీవ్ సెల్ కనీ ్వనర్ బాలాజీ నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు గాదె కృష్ణారావు, యద్దనపూడి శ్రీనివాస్, మండల కార్యదర్శి తొండపు మధుసూధన్‌రావు, నాయకులు రాయల రమేష్, చిట్టెం నరసింహారావు, దూళిపాల రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ సంరక్షణ నియమాలు ఐక్యరాజ్యసమితికి తూట్లు

## గడ్డం లక్ష్మణ్



**సత్తుపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రూపొందిస్తున్న నూతన అటవీ సంరక్షణ నియమాలు ఆదివాసీల రక్షణ కోసం ఐక్య రాజ్య సమితి పేర్కొన్న ఆశయాలకు తూట్లు పొడిచే విధంగా ఉన్నాయని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. సత్తుపల్లిలో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా పౌర హక్కుల సంఘం 17వ మహా సభలను సీనియర న్యాయవాది కొండపల్లి విజయ్‌కుమార్ ప్రారంభించారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కూకలకుంట రవి అధ్యక్షత జరిగిన ఈ సభలకు రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. నారాయణ రావులు హాజరై మాట్లాడుతూ ఎటువంటి గ్రామ సభలు, పర్యావరణ అనుమతులు లేకుండానే అడవిలో సంపదను బహుళజాతి కంపెనీలకు స్వాధీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా అటవీ నియమాలను రూపొందిస్తుందని విమర్శించారు. అటవీసందపదను మోడీ ప్రభుత్వ ఆస్థులుగా పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆది నుంచి అటవీ సంపద ఆదివాసీలకే చెందిందని, ప్రభుత్వ చట్టాల ద్వారా ఆదివాసీల హక్కులను ప్రభుత్వాలు కొల్లగొడుతున్నాయని ఆరోపించారు. తెలంగాణలో పోడుభూముల హక్కల ఉల్లంఘన ప్రాధాన్య త అంశంగా ఉందన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే కాకుండా వారు నివశించే ప్రాంతాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి వారికి అడవిపై హక్కులు కల్పించాలన్నారు. కేసీఆర్ పాలనలో పోలీసుల హింస పెరిగిందని, లాకప్ డెత్‌లు, బూటకపు ఎన్‌కౌంటర్ల జరగడం శోచనీయమన్నారు. ఈ మహా సభలలో ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పి. విప్లవ్ కుమార్, డి. శిరీష, ఎన్. వెంకటేశ్వర్లు, ఆర్. పావెల్, సింగ్, ఉపేంధర్, ఉదయ రాఘవేందర్, కె. శ్రీనివాసరావు, ఉమా మహేశ్వరరావు, భార్గవ్, నాగేంద్రబాబు, దుర్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్‌ను పరామర్శించిన డా. మట్టా దయానంద్

**సత్తుపల్లి,డిసెంబర్ 04, ప్రభాతవార్త:**

బైపాస్ రోడ్‌లో ఫోటో గ్రాఫర్ మల్లికంటి రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం అయిన నేపథ్యంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకులు డా. మట్టా దయానంద్ ఆదివారం ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రజక సంఘం నాయకులు బెల్లంకొండ రాము కి ఇటీవల కాలుకు గాయం అవడంతో డాక్టర్ మట్టా దయానంద్ ఆయనను పరామర్శించారు. డా. మట్టా దయానంద్ వెంట ఇమ్మనేని ప్రసాద్‌రావు, కమల్ పాషా, ప్రవీణ్‌రెడ్డి, దొడ్డా శ్రీనివాస రావు, ఇనూష్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రంగా గాయాలు



**నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

ఆచార్లగూడెం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రంగా గాయాలైనాయి. ఖమ్మం నుంచి వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌ను హటాత్తుగా ఆచార్లగూడెం గ్రామం వైపుకు మళ్ళి ంచడంతో ఆవెనకనే వస్తున్న కారు వేగంగా వచ్చి బలంగా ట్రాక్టర్‌ను డీకొట్టడంతో ట్రాక్టర్ పల్టీ కొట్టి ప్రమాదంకు గురైంది. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన ఇరువురిని వైద్యం నిమిత్తం హస్పిటల్‌కు తరలించారు. నేలకొండపలి ్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## నాగిరెడ్డి కుటుంబానికి పరామర్శ



**తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 4**

ఇటీవల మండల పరిధిలోని కుర్నవల్లిలో మృతి చెందిన మన్నెం నాగిరెడ్డి కుటుంబాన్ని సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సోదరుడు అన్నెం కోటిరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట తూళ్ల జనార్దన్, నరసింహాచారి పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా సభ్యులుగా మస్తాన్

**తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 4**



ఖమ మ్మంలో డిసెంబర్ 3న జరిగిన సిఐటియు జిల్లా మహాసభల్లో తల్లాడ మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌ను జిల్లా కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లానాయకులు తాతా భాస్కర్‌రావు, పలు ప్రజాసంఘాల నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహనరావు, గుంటుపల్లి వెంకటయ్య, షేక్ నన్నెసాహెబ్, సత్తెనపల్లి నరేష్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గానికి సంబందించి ఎటువంటి పోరాటానికైనా ప్రజాసంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి పొంగులేటి



**తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 4**

మండల పరిధిలోని కుర్నవల్లిలో కాబోయే నూతన వధూవరులను మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వదించారు. ఆయన వెంట అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మట్టా దయానంద్, అయిలూరి కోటారెడ్డి, గంటల వెంకటాచారి, పోతురాజు కోటయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రవాసభారతీయుడు చేగిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కొద్ది సేపు ముచ్చటించి చిన్ననాటి సంగతులను గుర్తుచేసుకున్నారు.




## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరం ప్రాంగణంలో ఆదివారం మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మాగంటి ప్రసాద్ , మాగంటి రమేష్ కలిసి వృద్ధులకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం చలికాలంలో ఈ కార్యక్రమం చేస్తున్నారు. అదేవిధంగా నిత్యం బాబా వారి మందిరంలో జరుగు నిత్య అన్నదానం ప్యాకెట్లు ఆదివారం వారి పేరున అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ, జిల్లా యువజన సంఘం, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి చింతల వినోద్ కుమార్ మాట్లాడుతూ .. రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009-2010 బడ్జెట్‌తో కలిసి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అన్నారు. ఇందులో చివరి ఏడుసార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషమని, బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరుపొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చారుగుళ్ళ వెంకటనాగభూషణం, భద్రాచలం నియోజకవర్గం ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ ఉడతా నగేష్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఇల్లందుల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు రేపాక హరి, చిరునోముల రామకృష్ణ, పద్మ, మాస్టర్ ఉడతా మణిదీప్, రాము పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్‌లు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా పలు గ్రామాలలో ఆదివారం వాల్‌పోస్టర్‌లు వెలిసాయి. ప్రజల మద్దతు లేకుండా ప్రజలపైనే ప్రజాయుద్ధమా .. కాలం చెల్లినా మావోయిస్టు సిద్ధంతాలతో రాద్ధంతమా .. మతి తప్పి .. గతి తప్పిన మావోయిస్టులను తరిమికొడతాం .. ఆదివాసీల అభివృద్ధికి అడుగులు వేద్దాం అనే నినాదాలతో ఈ వాల్‌పోస్టర్‌లు వెలిసాయి. ఆదివాసీ ప్రజలారా మేల్కొండి మావోయిస్టు పార్టీ ఉత్సవాలను బహిష్కరించండి అనే నినాదాలు ఈ వాల్‌పోస్టర్‌లో ఉన్నాయి.

# మా సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించండి

**-ఎమ్మెల్యే వీరయ్యకు వినతిపత్రం సమర్పించిన ట్రైబల్‌స్కూల్ అండ్ హస్టల్స్ డైలీవేజ్ వెల్ఫేర్ అసోసియేషన్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ట్రైబల్‌స్కూల్ అండ్ హస్టల్స్ డైలీవేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నగిరిజన సంక్షేమ హస్టల్స్, పాఠశాలలో పనిచేస్తున్న అర్హులైన డైలీవేజ్ వర్కర్స్ అందరిని క్రమబద్ధీకరించాలని, రెగ్యులైజేషన్‌కు అర్హులు కానీ వారందరిని టైమింగ్స్ స్కేల్ ఇస్తూ 30 శాతం పిఆర్సీ కలుపుతూ అన్ని జిల్లాలోని ఉన్న డైలీవేజ్ వర్కర్‌లను సమానంగా ప్రతి నెల 5వ తారీఖులోగా జీతాలు చెల్లించాలని, ఆరోగ్య భీమా కల్పిస్తూ ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తదితర డిమాండ్‌లను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాల్సిందిగా ఆ వినతిపత్రం ద్వారా కోరారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు సరెళ్ళ నరేష్,, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, సరెళ్ళ వెంకటేష్, ఉబ్బ వేణు, తెల్లం నరేష్, దేవకి, సరిత, హసీనా, వసీమా, జిల్లా ట్రైబల్ స్కూల్ అండ్ హస్టల్స్ డైలీవేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం సీఎస్ఐ పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం

**-డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు ఆదివారం సందర్శించారు. సీఎస్ఐ యాజమాన్యం పాఠశాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక పాఠశాలకు విద్యార్థులకు వచ్చే సంఖ్య తగ్గిపోతుందని, గ్రామస్తుల ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఆయన స్పందిస్తూ లక్ష్మీనగరంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల ప్రభుత్వ విద్యాశాఖలో విలీనం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. చిన్నారులను భవిష్యత్తు తీర్చిదిద్దే పాఠశాల ఇటువంటి ధీనస్థితిలో ఉండడం బాధకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలల్లోఎంతో మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నా సీఎస్ఐ పాఠశాల ఇటువంటి ధీనస్థితిలో ఉండడం దారుణమని, ఈ పాఠశాల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, ప్రభుత్వ విద్యాశాఖలో విలీనమయ్యేలా కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, రైతు బందు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు, కణితి రాముడు, మద్ది రాము, బింగి నాగేశ్వరరావు, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం స్కూల్ జోన్‌లో రోడ్డు ప్రమాదాలు

**-జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్ మార్కింగ్ నిర్మాణాల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల మొర**

**-పాఠశాల జోన్ రహదారిపై అతివేగంగా వాహనాల రాకపోకలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని అత్యధిక విద్యార్థులు చదువుతున్న నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ జిల్లా పరిషత్ మెమోరియల్ పాఠశాల వద్ద స్కూల్ జోన్ రహదారిపై జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్ మార్కింగ్ లేక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోనే అత్యధిక విద్యార్థులు చదువుతున్న ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి పక్కనే ఉండడం వలన అతివేగంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాల వల్ల అప్పుడప్పుడు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంటికి వచ్చే వరకు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా స్కూల్‌జోన్ మరియు గో .. స్లో .. సూచికను తెలిపే బోర్డులు లేకపోవడం వల్ల రహదారిపై వెళ్ళే వాహనాలు అతివేగంగా వెళ్తున్నారు. పాఠశాల ప్రారంభం మరియు ముగింపు సమయంలో విద్యార్థులు రహదారి దాటే సమయంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అలాగే పాఠశాల సమీపంలో ప్రముఖ దేవాలయం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచల క్షేత్రానికి నిత్యం అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని





వెళ్తుంటారు. అట్టి సమయంలో కూడా అతివేగంగా వస్తున్న వాహనాలు వల్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో పాఠశాల వద్ద ప్రధాన రహదారిపై సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, ఎత్తైన స్పీడ్ బ్రేకర్‌లను నిర్మించారు. డబుల్‌రోడ్డు ఉన్న రహదారిపై స్పీడ్ బ్రేకర్‌లు తీసివేయాలని కోర్టులు ఆదేశించడంతో అట్టి స్పీడ్‌బ్రేకర్లను అధికారులు తొలగించారు. అట్టి స్పీడ్‌బ్రేకర్‌ల స్థానంలో జీబ్రాలైన్, సెంట్రల్ మార్కింగ్‌ను నిర్మించేలా అదికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద చిన్ననల్లబెల్లి, పెద్దనల్లబెల్లి ప్రదాన కూడలి వద్ద, లక్ష్మీనగరం, బుర్రవేముల గ్రామసమీపంలో ఈ జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్ మార్కింగ్‌ను ఆర్ అండ్ బీ శాఖాదికారులు నిర్మించారు. అదేవిదంగా నర్సాపురం గ్రామంలో కూడా స్కూల్‌జోన్ ప్రాంతంలో జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్‌ను మార్కింగ్‌ను నిర్మించాలని ఆ గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్నారు.

# బోనకల్‌లో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

**బోనకల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** తెరాస రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడినడ బోనకల్ మండలంలో ఆదివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండలంలోని బోనకల్ రోడ్డులో నూతనంగా ఏరానపటు చేసిన ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. జానకీపురంలో జరిగిన గంగధరి కృష్ణయ్య కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారిని దీవించారు. బోనకల్ గ్రామంలో గుదిమళ్ళ శంకరయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా రావల్లి గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను





కూడా అందజేశారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, బొమ్మెర రామ్మూర్తి, డా॥ కోటా రాంబాబు, బోనకల్ మండల నాయకులు ఉమ్మినేని కృష్ణ, సైదానాయక్, కొమ్మినేని ఉపేందర్, మందడపు తిరుమలరావు, తొండపు వేణు, చిలక వెంకటేశ్వర్లు, జ్యరిపోతుల రవీందర్, గాదె నవరోత్తమరెడ్డి, బండి వెంకటేశ్వర్లు, బోయినపల్లి మురళి, భాగం నాగేశ్వరరావు, తోటకూర వెంకటేశ్వరరావు, కోయినేని ప్రదీప్, బీరెల్లి కృష్ణ, సాధినేని రాంబబు, కన్నెటి సురేష్, రేగళ్ళ వీరయ్య, ఎస్కె జానీ, తిరుపతిరావు, వీరబాబు, గంగదేవుల రామకృష్ణ, తోట ప్రసాద్, బెజవాడ వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, కొరివి సురేష్, శ్రీహరి, దారగాని నాగేశ్వరరావు, తోటకూర అనంతరాములు, చంద్ర కృష్ణ, రాములు, శేషు, చింతపట్ల నరేష్, ముతానతరపు వెంకటి, మామిళ్ళ కోటేశ్వరరవు, దాసరి గణేష్, మామిళ్ళ కృష్ణయ్య, గొడుగు కృష్ణ, గుడిద వీరబబు, చిట్టిమోతు శ్రీను, బక్క కిరణ్ పాల్గొన్నారు.

# మున్సిపల్ హెచ్చరికలతో ప్లాట్లు శుభ్రం

**మధిర, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** అపరిశుభ్రతకు నిలువుగా మారిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టాలని యజమానులకు మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆదేశాలకు స్పందన లభించింది. మధిర మున్సిపలిటీ పరిధిలోని లడకబజార్ అయ్యప్ప నగర్‌లోని ఖాళీ ప్లాట్లలో మున్సిపల్ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఖాళీ ప్లాట్లలో కంప చెట్లు పెరిగి విషపురుగులకు నిలయంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయని ఫిర్యాదులు



రావడంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి కంప చెట్లు పెరిగిన ప్లాట్లలో ఈ స్దలం మున్సిపాలిటీ వారిది ఆక్రమించిన ఎడల శిక్షార్హులు అని హెచ్చరిక బోర్డులను పెట్టించారు. దీనికి స్పందించిన కొంత మంది ప్లాట్ల యజమాఆనులు ఆదివారం జెసీబీతో వారి వారి ప్లాటలలో కంపచెట్లు అపరిశుభ్రత వాతావరణాన్ని తొలగించి శుభ్రం చేయించారు. మిగిలిన ప్లాట్ల యజమానులు కూడా స్వచ్ఛందంగా కంప చెట్లను తొలగించుకోకపోతే హెచ్చరిక బోర్డులను తమ ఇండ్ల మధ్యలో పెరిగిన కంప చెట్లను తొలగించడంతో అక్కడ నివసిస్తుననన వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఆర్ ఏసీ ఫంక్షన్ హాల్ ప్రారంభం



**బోనకల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించినే ఎస్ఆర్ ఎసీ, నాన్ ఏసి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి శాసన సభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగింది. భట్టి విక్రమార్క మాట్లాడుతూ. మండల కేంద్రంలో ఏసీ ఫంక్షన్ హాల్ అందుబాటులోకి రాఆవడం సంతోషకం ˇమని, ఫంక్షన్‌హాల్ నిర్వాహకులు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, యువజన కాంగ్రెస్ మదఇర నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్, సర్పంచులు భాగం శ్రీనివాసరావు, సుబ్బారావు, రవి, యంగల అమరయ్య, దయామని, యూత్ కాంగ్రెన్ అధ్యక్షుడు భద్రునాయక్, మండల కాంగ్రెస్ నాయకులు చంద్ర శ్రీను, బాలరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడుభూక్యాశ్రీను,పున్నారావు పాల్గొన్నారు.

## చలికాలం బీపీ, షుగర్‌లతో అప్రమత్తంగా ఉండాలి



**బోనకల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** చలికాలం బీపీ, షుగర్‌లతో అప్రమత్తంగా ఉండాలని మేఘశ్రీ హాస్పిటల్స్ ప్రముఖ వైద్యులు టి పవన్‌కుమార్ ఆదివారం పేర్కొన్నారు. బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాష్‌రావు జ్ఞాపకార్థం మేఘశ్రీ హాస్పిటల్ నందు నిర్వహించే బీపీ, షుగర్ ప్రత్యేక మెగా క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. చలికాలంలో అధిక రక్తపోటు ఉన్న వారు క్రమం తప్పకుండా బీపీ చెక్ చేసుకుంటూ ఉండాలన్నారు. బీపీలో అనూహ్య మార్పులు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. బీపీ, షుగర్ పేషెంట్లు అవగాహన లోపంతో సరైన వైద్యం పొందక పక్షపాతం,బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులకు గురౌతున్నారు. బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్నవారు వైద్యం కోసం ఖమ్మం, ఇతరత్రా పట్టణాలకు వెళ్లకుండా నెలకు రూ. వెయ్యి నుండి రూ. 2వేలు వరకు ఖర్చు తప్పుతుందన్నారు. ఈ ప్రత్యేక క్యాంప్‌లో రూ.ప 100లకే సరిపడ బీపీ, షుగర్ మందులు అందజేస్తున్నచారిట్రబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమన్నారు. ట ఈ కార్యక్రమంలో బత్తినేని చారిట్రబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్‌కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జక్కా నాగభూషణం, ఏలూరి పూర్ణచందు, బీజేపీ నాయకులు ఏనుగు సుమన్, దంత వైద్య నిపుణులు సోమనపల్లి ఉదయ్‌కిరణ్, క్యాంప్ నిర్వహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాధ్, ఫిజియోథెరపిస్ట్ షేక్ తాజ్, ల్యాబ్ టెక్నీషియన్లు యంగల గిరి, భవాని పాల్గొన్నారు.

## శాంతి నిలయంలో మల్లు నందిని జన్మదిన వేడుకలు

**బోనకల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మధిర శాసనసభ్యులు సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదినోత్సవ వేడుకలను శాంతి నిలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి ఆశ్రమంలో మానసిక వికలాంగ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మ నందిని విక్రమార్క నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని భగవంతున్ని కోరుతున్నామని అమ్మ ఫౌండేషన్ ద్వారా పలు రకాల సేవ కార్యక్రమాలను అందజేసూనత పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నరని మరీన్ని సేవా కార్యక్రమాలను ముందు ముందు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బడే, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేగల వేలాద్రి, యువజన నాయకులు ఏసుపోగు హేమూన్, దారెల్లి రాకేష్, శ్రీపాటి నాగరాజు, యంగల గౌతం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా శ్రీను, కొండా, వెంకట నర్సయ్య, యువజన నాయకులు జి పున్నారవు, జనప్రీయకుమార్, పిల్లి రాకేష్, రామారావు, ఆనందరావు పాల్గొన్నారు.





## ఘనంగా మల్లు నందిని జన్మదిన వేడుకలు



**మధిర, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** అమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మధిర ఎమ్మెల్యే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని జన్మదిన వేడుకలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మధిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జన్మదిన వేడుకలను మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే భట్టి విక్రమార్క కేక్‌ను కట్ చేసి నందిని విక్రమార్కకు జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. నందిని మాట్లాడుతూ.... మధిర నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆశీస్సులు ఎప్పుడూ ఇలాగే కొనసాగాలని అన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల వెంకటరమణగుప్తా, ముఖ్య నాయకులు చావా వేణు, వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రంగా హన్మంతరవు, నియోజకవర్గ యువజన అద్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, దారా బాలరాజు, కౌన్సిలర్ కోనధని కుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, బొమ్మకంటి హరిబాబు, మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు, చింతకాని, మండలాలకు చెందిన పార్టీ బాధ్యతలు అనుబంద సంఘాల నాయకులు మధిర మండల పట్టణ యూత్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నేడు సబ్ డివిజన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మధిర,డిసెంబర్ 4, ప్రభాతవార్త :** పెద్దగోపతి నుండి మధిర 132కేవి సబ్ స్టేషన్ వరకు జరుగుతున్న నూతన విద్యుత్ టవర్ల నిర్మాణ పనులలో నేపథ్యంలో సోమవారం సబ్ డివిజన్‌లో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మధిర ఏడీఈ ఎం అనురాధ తెలిపారు. మధిర, ఎర్రుపాలెం, బోనకల్లు మండలాలలో విద్యుత్ సరఫరాను ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదే విధంగా పగటిపూట విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్న నేపథ్యంలో వ్యవసాయ పంట పొలాలకు నీటి సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా రైతుల వ్యవసాయ మోటార్లుకు రాత్రి 9గంటల నుండి విద్యుత్ సరఫరా చేయబడుతుందని వినియోగదారులు రైతులు సహకరించవల్సిందిగా ఏడీఈ కోరారు.

### వెంకటమ్మకు నివాళులర్పించిన తాతా, లింగాల



**మధిర, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** మధిర మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు సీనియర్ టీఆర్ఎస్ నాయకులు కోఠారి రాఘవరావు తల్లి వెంకటమ్మ ఇటవల మృతి చెందిన సంగతి విధితమే. ఆదివారం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు రాఘవరావు ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. స్వర్గీయ వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. వారితో పాటు స్దానిక టీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎన్‌కేనగర్ పంచాయతీలో గ్రామసభ

*చుంచుపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*



మండంలోని బాదావత్ తండా ఎన్‌కేనగర్ పంచాయతీ కార్యాలయంలో ఉపాధి గ్రామసభను ఆదివారం నిర్వహించారు. ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్‌లో భాగంగా ఎంపీపీ శాంతి పాల్గొని మాట్లాడారు. పనులు సంబంధించిన వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, సెక్రటరీ లలిత, టీఏ నాగరాజు, వార్డు మెంబర్లు కృష్ణయ్య, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## నేడు మృత్తికా దినోత్సవం

*సుజాతనగర్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మూడు రైతు వేదికలు అయిన సుజాతనగర్, పాత అంజనరాపురం, గరీబ్‌పేటలలో మృత్తికా దినోత్స వాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి నర్మద ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, రైతు సోదరులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి

**- మన ధర్మాన్ని మనం నిర్వర్తించాలి**

**- గీతాజయంతి వేడుకల్లో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్04:*

ప్రతిఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని, మానవసేవే మాధవసేవని ప్రతిమనిషి తోటివారికి సహాయం అందించాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణం సుందరయ్యనగర్‌లోని శ్రీకృష్ణ ఆలయంలో నిర్వహించిన గీతాజయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. భగవద్గీతలో చెప్పినట్లు మనధర్మాన్ని మనం నిర్వర్తించాలని, వచ్చే ఫలితాన్ని భగవంతునికి వదిలేయాలన్నారు.



మనమాటలు, చేతలు ఇతరులకు బాధకల్గించ కూడదని మనకు సహాయం చేసేవారికే కాకుండా అపకారికి కూడా ఉపకారం చేయడం దైవత్వం అన్నారు. అనంతరం శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ప్రభుత్వవిప్ రేగాకు మంత్రోచ్చరణలతో వేదపండితులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఆవుల నర్సింహారావు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, గాజుల రమేష్‌కుమార్, సందుపట్ల నారాయణరెడ్డి, ఇంద్రారెడ్డి, లక్ష్మీనారాయణ, కొలిపాక ప్రభాకర్, దూపకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న కమ్యూనిస్టులు

*ఆళ్లపల్లి ప్రభాతవార్త :*

మండల కేంద్రంలో మర్కోడు గ్రామ పంచాయతీలో ఆనాటి కాలం నుండి ఇప్పటివరకు ఎర్రజెండా పార్టీ కిందనే పనిచేసిన తాళ్లపల్లి సాయన్న, యాసారపు బాబులు ప్రజాపంద న్యూడెమోక్రసీ పార్టీలో కీలకపాత్ర పోషించారు. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా కాలంతోపాటు టెక్నాలజీ పరంగా ప్రజలు పరుగులు వేస్తుండటంతో ప్రస్తుత కాలంలో రాష్ట్రంలో కారు జోరు వేగంగా ఉండటంతో ఎక్కడ చూసినా ఏఎక్కడ చూసినా ఏ గ్రామాలలో అయినా పట్టణాలలోనైనా గులాబీ కారు ప్రతి ఒక్క కుటుంబంలో ఏదో ఒక లబ్ధి చేకూర్చడంతో ప్రతి ఒక్కరూ కారు వైపే చూస్తుండటంతో ప్రస్తుత సమయంలో ఆకర్షితులవుతున్నారు. గతంలో తాళ్లపల్లి సాయన్న యాసారపుబాబు



న్యూడెమోక్రసీ పార్టీలో వీరి పాత్ర చాలా అమోఘం. యాసరపుబాబు కోపరేటివ్ ఛైర్మన్‌గా పని చేశారు. తాళ్లపల్లి సాయన్న ప్రస్తుతం న్యూడెమోక్రసీ పార్టీలోనే కోపరరేటివ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం వీరు న్యూడెమోక్రసీ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాయం నరసింహారావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమరం శంకర్‌బాబు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొమరం వెంకన్న, పినపాక ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు సమక్షంలో చేరారు. పార్టీ ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కొయ్యలను కాల్చొద్దు

**వరికొయ్యలకు నిప్పుపెడితే రైతులకు నష్టం**

**భూసారం కోల్పోయి పంట దిగుబడి తగ్గుతుంది**

**పొలాన్ని కలియ దున్నితేనే పంటలకు మేలు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

గతంలో వరి పంటలను కొడవళ్లతో మొదళ్లదాకా కోసేవారు.రైతులకు పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలు కుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసుకునే వారు.అయితే ప్రస్తుత సాగు విదానంలో అనేక మార్పులు వచ్చాయి.పశువుల సంఖ్య తగ్గి పోవడంతో యంత్రాలను విరివిగా ఉపయోగిస్తున్నారు.హార్వెస్టర్ మిషన్‌తో వరి పంటను కోసే సమయంలో పైకి కోయడం ద్వారా కొయ్యలు పెద్దగా మిగిలి పోతున్నాయి.అవసరమున్న రైతులు గడ్డిని తీసుకెళుతున్నారు.దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరి కొయ్యలను తగుల బెడుతున్నారు.దీనివల్ల అధిక నష్టాలు వచ్చే అవకాశముందని ఎట్టి పరిస్థితుల్లోను వరి కొయ్యలను తగుల బెట్టొద్దని రైతులకు వ్యవసాయ అధికారులు సూచనలు చేస్తున్నారు.

**కాల్చడం ద్వారా భూసారం కోల్పోతుంది**



వరికొయ్యలను కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి సారాన్ని కొల్పోతుంది.ముఖ్యంగా నత్రజని,ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాలు శాతం తగ్గుతుంది.ముఖ్యంగా పంటలకు ఉపయోగ పడే సూక్ష్మజీవులు,రైతుమిత్ర పురుగులు నశిస్థాయి.దీంతో పంట దిగుబడి సరిగా రాదు.భూమికి పీచుపదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి.పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయి.పొలాల్లో తిరిగే పాములు,తొండలు,ఎలుకలు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉంది.దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు,మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలి పోవడంతో పర్యావరణానికి హానికలుగుతుంది.ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉన్నధాన్యం కాలిపోయే ప్రమాధం ఉంది.

**అవగాహన కల్పించని అధికారులు**

వరికొయ్యలకు నిప్పు పెట్టొద్దని అధికారులు,రైతులకు సూచనలు.సలహాలు అందించడం లేదు.అంతే కాదు అధికారులు రైతు బంధు,రైతుబీమాపై తప్ప రైతులకు క్షేత్ర స్థాయిలో సలహాలు,సూచనలు అందించడం లేదు. కనీసం గ్రాఫ్ బుకింగ్‌లోనైనా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సాగు వివరాలు సేకరించాల్సి ఉంటుంది. కానీ రైతు వేదికలో ఉంటు రైతులను పిలిపించుకొని పంటలు నమోదు చేస్తున్నారని రైతులే చెబుతున్నారు.ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సూచనలు అందించాల్సిన అవసరం ఉంది.



# 14న జరిగే ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

<u>ములకలపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :</u> ములకలపల్లి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న కొత్తగూడెంలో జరగనున్న అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపంథా జిల్లా కార్యవర్గ సభ్యులు నూపా భాస్కర్ మాట్లాడుతూ ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతున్నారని, సభలో దేశంలో స్వాతంత్ర్యం అనంతరం పాలకులు చేపట్టిన విధానాలు, 75 ఏళ్లుగా దేశంలో జరిగిన, జరుగుతున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై సమగ్రంగా చర్చించనున్నట్లు తెలిపారు. గత ఏడాది ఢిల్లీలో జరిగిన లక్షలాదిమంది రైతుల మూడు రైతు వ్యతిరేక చట్టాల రద్దుపై జరిగిన పోరాటంలో కీలకపాత్ర, గొప్ప చరిత్ర తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కల్లూరి కిషోర్, మండల కమిటీ సభ్యులు ఎర్రగొర్ల రామారావు, నకిరికంటి నాగేశ్వరరావు, శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, యువజన సంఘం డివిజన్ కార్యదర్శి కొర్సా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







## నేడు గ్రీవెన్స్‌డే

<u>కొత్తగూడెం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u> జిల్లా కలెక్టరేట్‌సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు.

## గిరిజనశాఖా మంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**-వామపక్ష నేతలు**

<u>చంద్రుగొండ, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u>



అడవితో ఆదివాసీలది విడదీయరాని బంధమని, వారి మనుగడకు అడవులే ఆధారమని జిల్లా వామపక్ష నాయకులు అన్నారు. ఆదివారం బెండాలపాడు శివారు ఎర్రబోడును సందర్శించి వలస ఆదివాసీలతో మాట్లాడారు. రేంజ్ అధికారి శ్రీనివాసరావు హత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంరతం సీపీఎం, సీపీఐ, ఎన్డీ, ప్రజాపంథ నాయకులు కనకయ్య, సాబీర్‌పాషా, మధు, సత్యం విలేఖరులతో మాట్లాడారు. రేంజర్ హత్యను ఖండిస్తూ ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వడంలో జప్యం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు వామపక్షాలు పోరాడుతున్నాయన్నారు. అడవులను ఖాళీ చేయాలని అటవీ అధికారులు జారీ చేసిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని కోరారు. గిరిజనశాఖా మంత్రి ఆదివాసీలు ఇక్కడివారు కాదని చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామనాథం, ఐలూరి రామిరెడ్డి, పెద్దిన్ని వేణు, రామడుగు వెంకటాచారీ, బొర్ర కేశవులు, పరికూటి వెంకట్రావ్‌లు పాల్గొన్నారు.

## కాలేజీ డబ్బులు కొట్టేసిన వారిపై ఫిర్యాదు

<u>లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u> మండలంలోని శ్రీమాన్విత డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శివప్రసాద్, క్లర్క్‌గా పనిచేస్తున్న కనకరాజులు కలిసి తమ కాలేజీ యాజమాన్యానికి తెలియకుండానే డబ్బులు కొట్టేసిన ఘటనపై శ్రీమాన్విత డిగ్రీ కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ సుబ్బారావు లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్ష్మీదేవిపల్లిలో ఉన్న ఏపీజీవీబీ బ్యాంకులో మా డిగ్రీ కాలేజీ పేరు మీద అకౌంట్ నంబర్ : 73176421552తో ఖాతా తెరిచి మా కాలేజీకి సంబంధించిన రూ.38,66,040 డబ్బులు కాజేశారని, వారి ఆధీనంలో ఉన్న మా కాలేజీకి సంబంధించిన లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇప్పిస్తే వారు చేసిన మరికొన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని, తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. మా కాలేజీకి సంబంధించిన బ్యాంకు ఖాతా ఐవోబీ కొత్తగూడెంలో అకౌంట్ నంబర్ 046482000001277 మీద నిర్వహిస్తున్నామని, గత కొంత కాలం నుంచి ఈ ఖాతాలో డబ్బులు పడకపోవడంతో మా కాలేజీ ప్రిన్సిపాల్, క్లర్క్‌ని ప్రశ్నించగా మాకు తెలియదని చెప్పారని, అప్పుడు మేమే కాలేజీ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇవ్వమని అడుగగా అది అంతా సీక్రెట్, అది ప్రిన్సిపాల్‌కు సంబంధించిందని ఇవ్వలేదన్నారు. అనుమానం వచ్చి విచారించగా డబ్బులు కాజేసినట్లు తెలిసిందని, సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోషయ్య వర్ధంతి

<u>జూలూరుపాడు, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u>




కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్య గొప్ప నాయకుడని మండల ఆర్యవైశ్య సంఘఘం అధ్యక్షుడు పెండ్యాల ప్రసాద్‌బావు అన్నారు. ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రోశయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిరంచారు. తొండెపు సుబ్బారావు, కొదుమూరి భాను ప్రకాష్, ఉడత పూర్ణచందర్‌రావు, వేముల గురునాథం, పెండ్యాల రాజ శేఖర్, పెరుమాళ్ల వాసు, దూపకుంట్ల రామారావు, వెచ్చా రమేష్, వందనపు రాఘవులు, ఉడత నగేష్, వందనపు రామారావులు పాల్గొన్నారు.

## రోశయ్య ఆశయాలు సాధిద్దాం

<u>చంద్రుగొండ, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u> మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ఆశయాలు సాధిద్దామని ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు కొదుమూరి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో రోశయ్య ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్ పెట్టే విషయంలో ఎక్కువసార్లు ఆర్థిక మంత్రిగా కొనసాగారని గుర్తు చేశారు. వైశ్య సమాజానికి స్ఫూర్తి ప్రధాత అన్నారు. ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం భద్రరావు, కొదుమూరు జనార్థన్, శివ, కుక్కడపు రామారావు, హరిబాబు రామపండు, మిట్టపల్లి నరేష్ (చిలక), లగడపాటి రంగారావు, పద్మనాభి నాగరాజు, రామకృష్ణ, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం

<u>కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u> రామవరంలో మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మాల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. పిల్లలు, మహిళలకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూల రవీందర్, బడికల పుష్పలత, వజ్రమ్మ, గంధం కల్పన, లావణ్య, బుసుమళ్ల లక్ష్మయ్య, తాడి వెంకట్రావ్, అల్లగొండ మోహన్, రాంలక్ష్మణ్, బందెల నర్సయ్య, పెయ్యాల రంగారావు, బూసుమళ్ల కనకరాజు, తాడి భరత్, గాధం రాజేందర్, జెట్టి శ్రీను, వెంకటేశ్వర్లు, వాకపల్లి హరినాథ్, దాసరి అశోక్, ఈశ్వరయ్య, ఎల్ఐసీ తొగరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




## మల్లు నందిని జన్మదిన వేడుకలు

<u>జూలూరుపాడు, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u>



అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహజంచారు. కాంగ్రెస్ మండల కమిటీ నాయకుడు బొడ్డు కృష్ణయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. లకావత్ లచ్చి నాయక్, ముత్తినేని రామయ్య, చాపలమడుగు నరసింహారావు, మందా బాబు, కిసాన్‌సెల్ అధ్యక్షుడు తాళ్లూరు అచ్చయ్య, జామ్లా నాయక్, సరోజిని, రుక్మిణి, సౌజన్య, సత్యనారాయణ, నరేష్, ప్రవీన్, నరసింహారావు, భద్రయ్య, హనుమంత రావు, నాగేశ్వరరావు, భాస్కరరావు, తులసీరాం, నరేష్‌లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, పట్టుదలతో సాధించలేనిది ఏమీ లేదు

**- టీబీజీకెస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్**

<u>కొత్తగూడెం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:</u> క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే సాధించలేనిది అంటూ ఏమీ లేదని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్, ఫిట్‌నెస్ ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్న సందర్భంగా జయశంకర్‌గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం ఆయన వారితో మాట్లాడారు. ఈ ఎంపికల్లో మంచి ప్రతిభ కనపర్చి ఉద్యోగాలు సాధించి సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గ్రౌండ్‌లో ఇంకా సౌకర్యాలు పెంచాలని, ఈ విషయంపై జీఎంతో మాట్లాడతానని రజాక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మురాద్, భీముడు, శ్రీనివాసరెడ్డి, బుక్క శ్రీనివాస్, హానోక్ రాజ్, మహేష్, రాము పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మళ్ళీ టీఆర్ఎస్ పార్టీదే అధికారం

**మధిర అసెంబ్లీపై ఈసారి గులాబీ జెండా ఎగురుతుంది**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి**

**టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి**

**ప్రత్యేక చొరవతో ఎర్రుపాలెం మండల అభివృద్ధి చేసుకుందాం**



*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండల టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం మండల టీఆర్ఎస్ అధ్యక్షులు పంపి సాంబశివరావు అధ్యక్షతన ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొని వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అందుకు రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్ళీ టీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజు ఆదివారం పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం నందు జరిగిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైతుల శ్రేయస్సు గురించి ఆలోచన చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ లని రైతుబంధు, రైతుభీమా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా, పంట కొనుగోలు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తూ రైతన్నలను భరోసా కల్పించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ వంటి పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్ళకు అండగా మారాయని తెలిపారు. అలానే గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి, పట్టణాల అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి అమలు చేస్తూ కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ హయాంలోనే మధిర నియోజకవర్గం అభివృద్ధి జరుగుతోందని, మరింత అభివృద్ధి చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో మధిర అసెంబ్లీలో కూడా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దళితబంధు తెచ్చింది.... ఇస్తుంది.. టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో నేడు దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. ఎర్రుపాలెం మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసుకుందామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పార్టీ విజయం కోసం అందరూ కలసి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ మాజీ మార్కెట్ చైర్మన్ చాలా రామకృష్ణ, ఎంపీపీ శిరిష జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీటీసీలు, సర్పంచులు సొసైటీ చైర్మన్ మండల యువజన అధ్యక్షుడు కొండపాటి సాంబశివరావు, పురుషోత్తంరాజు, మొగిలి అప్పారావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు మంత్రి పువ్వాడ పర్యటన



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్04:*

పినపాక నియోజకవర్గంలో ఈ నెల 5న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పినపాక నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నిఏర్పాట్లు చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పువ్వాడ అజేయ్‌కుమార్ తొలుత అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో ఉదయం 10:40గంటలకు సైడ్‌డ్రైన్లకు, 11:15గంటలకు అశ్వాపురం పట్టణంలో సైడ్‌డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్‌కు శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అనంతరం 11:45గంటలకు మణుగూరు పట్టణంలో శ్రీసాయిదుర్గా లాడ్జిని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నారు. 12:15గంటలకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. 12 :40గంటలకు అంబేద్కర్ సెంటర్లో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:10గంటలకు అశ్వాపురంలో భోజన కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుంచి ఖమ్మం తరలివెళ్లనున్నట్లు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని టీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, అనుబంధ కార్మికసంఘాల నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మణుగూరు మున్సిపాలిటీలో చెత్త ఆటోలు మాయం

**-అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న స్థానికులు**



*మణుగూరు రూరల్,డిసెంబర్ 04 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో అధికారుల,సిబ్బంది నిర్లక్ష్యం వల్ల చెత్త సేకరించే రెండు ట్రాలీ ఆటోలు మాయమైనట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... మణుగూరు మున్సిపాలిటీకి చెందిన రెండు చెత్త సేకరించే బజాజ్ ట్రాలీ ఆటోలు సుమారు రెండు సంవత్సరాలుగా మండల పరిధిలోని శేషగిరినగర్ మజీద్ ప్రాంతంలో రోడ్డుపక్కనే రిపేరు పేరుతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తమ సొమ్ము కాదులే అని..నిర్లక్ష్యంగా వదిలి వేశారు. అప్పటి నుండి ప్రతి రోజు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆ దారివెంట వస్తున్నారు..వెళ్తున్నారు కానీ రోడ్డు పక్కనే ఉన్న చెత్త సేకరించే ఆటోలను పట్టించుకోలేదు. కానీ గత రెండు రోజులుగా చెత్త సేకరించే ఆ ట్రాలీ ఆటోలు కనిపించడం లేదు.(ఒకేసారి రెండు ట్రాలీ ఆటోలను దొంగలు మాయం చేశారా..మున్సిపాలిటీ సిబ్బంది మాయం చేశారా తెలియాల్సి ఉంది )ఇది ఇలా ఉండే ఈ రెండు ట్రాలీ ఆటోలే కాకుండా మున్సిపాలిటీకి చెందిన మరొక చెత్త సేకరించే పెద్ద టాటా ఏసి ట్రాలీ,మణుగూరు సిఎస్‌పి సాగర్ సర్వీసింగ్ వద్ద గల ఓ మెకానిక్ షెడ్డులో గత సంవత్సరంగా ఉండటంతో మున్సిపాలిటీకి చెందిన కొంతమంది చేతివాటం ప్రదర్శించి అందులోని భాగాలు ఇంజన్,టైర్లు మొత్తం దొంగ చాటుగా అమ్ముకున్నట్లు తెలుస్తోంది. ఇందులో మణుగూరుకు చెందిన ఓ ప్రముఖ ఆటో మొబైల్ వ్యాపారి హస్తం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా మణుగూరు మున్సిపాలిటీలో మైనర్ రిపేర్లు వచ్చిన వాహనాలను సైతం పక్కన పెట్టి కాసుల కక్కుర్తితో నూతన వాహనాలను కొనుగోలు చేస్తున్నారని,రిపేరు నెపంతో వాహనాల్లో ఉన్న భాగాలను అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీకళాశాలలో వార్షికోత్సవ సంబురాలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*




భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసుకుల కేంద్రంలో ఓపెన్ యూనివర్సిటీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వేడుకల నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా అసిస్టెంట్ ప్రొఫెసర్, కోఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు హాజరై యూనివర్సిటీ యొక్క లక్ష్యాలు, ఉద్దేశ్యాలు గుర్తు చేస్తూ ఈ అధ్యయన కేంద్రం నుంచి డ్రిగీ సాధించిన విద్యార్థులు కొంత మంది ఉద్యోగాలు పొందారని, విదేశాల్లో కూడా ఒక విద్యార్థి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తుందని ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ ఎన్.విజయకుమారి, వి.శివ, పీ.కళ్యాణి, ఎస్.లక్ష్మణ్, అనిల్, జాక్ట్ ఆర్.ధర్మారావు, కే.సురేందర్, అభ్యాసుకుల సిహెచ్.రాధాకృష్ణ, మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో చేపట్టిన కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి మొక్కలు నాటారు. అనంతరం డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి వారు గత 11 సంవత్సరాల నుండి మొక్కలు నాటుతూ భద్రాచలాన్ని సుందర భద్రాద్రిగా మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని, మొక్కలు నాటటమే కాక వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సంవత్సరం కుండీలలో మొక్కలు నాటటం ద్వారా భద్రాచలానికి మరింత పచ్చదనాన్ని, మరింత సుదరీకరణ చేయటానికి చేస్తున్న ప్రయత్నానికి మావంతుగా 10 కుండీలు అందిస్తామని, ఈ విధంగా మేము కూడా గ్రీన్ భద్రాద్రి వారి సేవలలో భాగస్వాములవటం చాలా ఆనందంగా ఉందని, మున్నుందు గ్రీన్ భద్రాద్రి వారి సేవలు మరింత విస్తరించాలని వారికి మావంతు సహాయ సహాకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు.అనంతరం గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మేము నూతనంగా చేపట్టిన కుండీలలో మొక్కల పెంపకం, మిద్దెతోటల పెంపకంపై అవగాహన కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని అన్నారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిదిలోని దుమ్ముగూడెం గ్రామంలో జాలారీ వీదిలో ఉన్న రామిశెట్టి గురువులు అనే వ్యక్తికి చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై ఆదివారం పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూరి గుడిసెలు మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న వలలు, సామాగ్రి, టీవీ, దుస్తులు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుత్ షాట్‌సర్క్యూట్ వల్ల ఈ అగ్నిప్రమాదం సంబవించిందని, చుట్టుపక్కల ప్రజలు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.50వేల వరకు ఆస్తినష్టం సంబవించినట్లు అంచనా వేశారు.

# ఓటరు నమోదును తనిఖీ చేసిన కలెక్టర్

## అర్హులైన వారు ఓటర్ నమోదు చేయించుకోవాలి

## వీపీ గౌతమ్

ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :
ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. కలెక్టర్ నగరంలోని జిల్లా విద్యాధికారి, జిల్లా అటవీ అదికారి కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి బూత్ స్థాయిల అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా తమ పేరును నమోదు చేసుకొనేలా, 17సంవత్సరాలు నిండినవారు ముందస్తు నమోదులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వారీగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులను, దివ్యాంగులను ట్రాన్‌జెండర్‌లను ఓటర్లుగా నమోదు చేయలని అన్నారు. అక్టోబర్





1, 2023నాటికి 18సంవత్సరాలు నిండే వారు అంటే, ఇంటర్ 2వ సంవత్సరం, ఆపై చదివేవారిని ముందస్తుగా ధరఖాస్తును ఇవ్వడం కానీ, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఫామ్-6 ద్వారా నూతన ఓటర్లను నమోదు, పామ్ 6 (బి), పామ్ 7, పామ్ 8 ద్వారా ఓటర్ల జాబితా వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతున్నదని ఆయన వివరించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి సర్వే ద్వారా ఓటర్ నమోదు చేయాలని, అర్హులైన కొతనత ఓటర్ల పేరు వివరాలతో జాబితా తయారు చేసి, వారందరు నమోదయ్యేలా చూడాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుండి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో వారి వారి పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నది...? ఎంత మంది కొతనత ఓటర్ల నమోదుకు అవకాశం ఉంది...? ఎంతమంది మరణించిన వారు...? వేరే ప్రాంతానికి షిఫ్ట్ అయినవారు ఉన్నది...? గరుడ యాప్ ఉపయోగిస్తున్నది...? అడిగి తెలుసుకున్నారు. ఇతర పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉనన ఓటర్ల జాబితా ఇవ్వాలన్నారు. ఓటరుగా నమోదు చేయాల్సిన వారి జాబితాను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గొల్లబజార్‌లో ఇంటింటికి వెళ్ళి, ఇంట్లో ఎందరు ఉన్నది..? 17సంవత్సరాలు నిండిన వారు...? కొత్తగా వివాహం అయి వచ్చిన వారు...? ఓటు హక్కు ఎందరికి ఉన్నది...? లేని వారు నమోదు చేసుకున్నది...? లేనిది...? అడిగి తెలుసుకున్నారు. 17సంవత్సరాలు నిండిన వారి నుండి ముందస్తు ధరఖాస్తులు తీసుకోవాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పార్లమెంట్ భవనానికి బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని జాతీయ మాల మహానాడు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి శ్రీను, జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, మండల అధ్యక్షులు పిల్లి రవివర్మలు అన్నారు. మండలంలోని ఉప్పుసాక గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రెంటాల కృష్ణ, గ్రామ కార్యదర్శిగా గుండమాల కృష్ణ, మండల గౌరవ అధ్యక్షుడిగా దుంపల బక్కయ్య, మండల కార్యదర్శిగా గంజి వెంకన్నలను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి



నుండి నేటి వరకు దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకు వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన దానిని కేంద్ర బిజెపి ప్రభుత్వం భుజాల మీద మోసుకొని వారికి వత్తాసు పలకడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.రాము, సిహెచ్.బాస్కర్, జి.శ్రీను, డి.నరేందర్, బి.రవికుమార్, ఆర్.శేషు, డి.శ్రీను, సిహెచ్.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక గాయకులకు ఘంటసాల స్ఫూర్తి ప్రధాత

పాల్వంచ, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:
ఔత్సాహిక గాయకులకు ఘంటసాల స్ఫూర్తి ప్రధాత అని వక్తలు కొనియాడారు. ఘంటసాల శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పాల్వంచ పట్టణంలోని కిన్నెరసాని రోడ్డులో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లో జరిగిన ఘంటసాల వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి



నివాళులర్పించారు. కళా రంగానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని, ఇలాంటి కార్యక్రమాలు మానవ సంబంధాలను పెంపొందించడమే కాకుండా మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా మంచి స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాంపెల్లి కనకేష్, సైదులు, పాకాలపాటి రోషయ్య, కొండలరావు, బాష, ఖాసీం, సారయ్య, శ్రీపాద సత్యనారాయణ, పొదిల సత్యనారాయణ, అన్నామణి పాల్గొన్నారు.




# జిల్లా స్థాయి నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్యస్పందన

సారపాక ప్రభాతవార్త:



స్థానిక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్యస్పందన లభించింది. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దాదాపు 60 మందికిపైగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ ఛైర్మన్ బిఎస్ఆర్ మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మీరంతా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మోడల్ పరీక్ష ఫలితాలను ఈనెల 7వ తేదీన తెలియజేస్తామని బిఎస్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ కోచింగ్ ఛైర్మన్ బిఎస్ఆర్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోలిండియా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఎస్ఈసీఎల్ జట్టు విజేత

## - కోల్ కంపెనీల్లో క్రీడలకు పెద్ద పీట

## - బహుమతులు అందజేసిన డైరెక్టర్ చంద్రశేఖర్

కొత్తగూడెం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:
సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కోలిండియా స్థాయి కంపెనీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పా, ఒపీ) చంద్రశేఖర్ హాజరయ్యారు. కోలిండియా స్థాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మనమందరం బొగ్గు కుటుంబంలో ఒక భాగమని అన్నారు. కోలిండియా ఒక మహారత్న కంపెనీ అని, 17 శాతం అభివృద్ధితో 700 మిలియన్ల ఉత్పత్తి చేసిందని అన్నారు. సింగరేణి సంస్థ దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు కంపెనీ అని, దేశ ప్రగతిలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. మనం రెండు సంవత్సరాలు కోవిడ్‌తో క్రీడలు నిర్వహించుకోలేకపోయామని అన్నారు. కోవిడ్ సేమయంలో కూడా మన కార్మికులు, అధికారులు అందరూ కలిసి ఉత్పత్తికి ఎంతగానో తోడ్పడ్డారని అన్నారు. కోల్ కంపెనీల్లో ఉత్పత్తితో పాటు సంక్షేమం, క్రీడలు ఒక భాగం అని అన్నారు. విజేతగా నిలిచిన ఎస్ఈసీఎల్, రన్నర్‌గా నిలిచిన ఈసీఎల్ జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు ఆనందరావు, బసవయ్య, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి శేషయ్య, జీఎం సివిల్ రమేష్‌బాబు, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



# మణికంఠుడి పడిపూజ...భక్త జనానికి కన్నులపండుగ

## -అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
## -అయ్యప్పస్వామి పాటలతో ఆహ్లాదంగా మారిన హరిహరక్షేత్రం

<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

స్వామియే శరణం అయ్యప్ప...హరిహర సుతనే శరణం అయ్యప్ప...ఆపద్బాంధవనే శరణం అయప్ప...అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకనే అంటూ ఇల్లెందు పట్టణంలోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పడిపూజా కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ఛైర్మెన్





కొప్పురావూరి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమానికి అయ్యప్ప మాలధారులతో పాటు సివిల్ స్వాములు, భక్తులు వేలాదిగా తరలివచ్చి పడిపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి పడిపూజా కార్యక్రమాన్ని కనులారా తిలకించి తన్మయత్వాన్ని పొందారు. పడిపూజా కార్యక్రమంలో బాగంగా శ్రీ హరిహర క్షేత్రం ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పడిపూజ సందర్భంగా అయ్యప్పస్వాములు పాడిన పాటలతో శ్రీ హరిహర క్షేత్ర ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అయ్యప్పస్వామి పడిపూజలో బాగంగా ప్రత్యేక పూజలతో పాటు పడిని వెలగించిన సమయంలో ఆ దివ్యజ్యోతుల వెలుగులో అయ్యప్పస్వామిని భక్తులు కనులారా తిలకించారు. పడిపూజా కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ మహాపడిపూజా కార్యక్రమంలో ఎస్‌పి.సాయిబాబా, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జానీపాషా, కౌన్సిలర్లు సిలివేరు అనిత,



మున్సిపల్ ఫ్లోర్‌లీడ్ కొక్కు నాగేశ్వర్‌రావు, గురుస్వామి ప్రవీణ్‌కుమార్, తిరుపతిరావు, మేకల నాగేశ్వర్‌రావు తదితర గురుస్వాములు పాల్గొన్నారు.




## పోలీసు ఉద్యోగాలకు శిక్షణ అభ్యర్థులకు ఉచిత బూట్ల పంపిణీ



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు అనుమతితో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు శిక్షణా తరగతులకు హాజరవుతున్న అభ్యర్థుల అభ్యర్థన మేరకు గుర్తింపు సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో చేతన ఫౌండేషన్ వారు బూట్లు పంపిణీ చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా ఉచిత శిక్షణ పొందుతున్న పోలీసు కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు గుర్తింపు సంఘం టీబీజీకేఎస్, చేతన ఫౌండేషన్ వారు మంచి మనసుతో అభ్యరనఉథలకు బూట్లు అందించడం ఎంతో సంతోషమన్నారు. అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సింగరేణి సంస్థ ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంటి పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపుసంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, చేతన ఫౌండేషన్ సభ్యుడు బి.సత్తులాల్, ట్రైనర్ జైనులుద్దీన్, సేవా సమితి సభ్యులు సాంబయ్య, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం

<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>



స్వచ్ఛ సర్వక్షణ్ 2023 టాయిలెట్స్ 2.0లో బాగంగా పురపాలకం పరిధిలో బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధించడమైనదని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ అంకుశ్‌షావళి తెలిపారు. ఆదివారం స్వచ్ఛ సర్వేక్షణ్ టాయిలెట్ 2.0లో బాగంగా పట్టణంలో బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధించడమైందని ఈ నిబంధనను ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు జరిమానాలు విధించడమైనదని పేర్కొన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బాగంగా ఇప్పటికే ఇల్లెందు పురపాలకాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చేపడుతున్న కార్యక్రమాతో పాటు బహిరంగ మలమూత్ర విసర్జన విషయంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు టాయిలెట్స్‌ను స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టేవారు ముందుకు రావాలని తెలిపారు. అంతే కాకుండా టాయిలెట్స్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చి బహిరంగ మలమూత్ర విసర్జనపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి అవగాహన పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు తెలియజేయాలి



<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రభుత్వం పనితీరును ప్రజలకు తెలియజేయాలని మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీఛైర్మెన్ కోరం కనకయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని 24 వార్డులకు చెందిన మహిళా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిఆ పాల్గొని ప్రసంగించారు. ఇల్లెందు మున్సిపాలిటీలోగల ప్రతి వార్డులో వార్డుకు సంబందించిన బాధ్యులు ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయాలన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను వార్డుకౌన్సిలర్లు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేయాలని తెలిపారు. వార్డు బాధ్యులు నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ నిత్యం ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజలకై అందించే సంక్షేమ పథకాలకు సంబందించి అర్హులైన లబ్దిదారుల నుంచి ముడుపులు తీసుకునే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అనేక పథకాలను తీసుకొస్తుందని వాటన్నింటిని అందరికీ చేరేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యాక్షులుగా సురేష్



<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>

మండల బిజేపి ఉపాధ్యాక్షులుగా బదావత్ సురేష్ నాయక్‌ను నియమించినట్లు ఆ పార్టీ మండల అద్యక్షుడు ధరావత్ బాలాజీనాయక్, టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హాతిరాంనాయక్‌లు తెలిపారు.బిల్లుడుతండా పంచాయతీ పరిధిలో బిజేపి పార్టీలో భారీగా చేరికలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు వినోద్, యువమోర్చా నాయకులు తారాచందర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## నగర సంకీర్తనను జయప్రదం చేయండి



<u>టేకులపల్లి,ప్రభాతవార్త:</u>

నేడు తూర్పు సేవాలాల్ ఆలయం నుండి పడమర సేవాలాల్ ఆలయం వరకు జరిగే నగర సంకీర్తన, జ్యోతి ప్రజ్వలనను జయప్రదం చేయాలని గోల్యాతండా సర్పంచ్ బోడ నిరోషామంగీలాల్ తెలిపారు.ముందుగా శ్రీ కోదండరామలయం ప్రాంగణంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ శంకుస్థాపన శ్రీరంగం అజయ్ సాయిచక్రి, విజయ్‌సాయి చక్రిలచే పూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడునని భక్తులు అదికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ప్రపంచ మృత్తిక దినోత్సవం

<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>

మండలంలోని బోడు రైతువేదికలో జరిగే ప్రపంచ మృతిక (నేల) దినోత్సవంను రైతులందరు హజరై నేల ఆరోగ్య పరీరక్షణకు సంబంధించిన సలహాలు, సూచనలు తెలుసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ రైతులకు పిలుపు నిచ్చారు.మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నేల ఆరోగ్య పరీరక్షణకు సంబందించిన విషయాలు తెలుసుకోవాని కోరారు.

## ఆదివాసి రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



<u>ఇల్లెందు, ప్రభాతవార్త :</u>

తెలంగాణ ఆదివాసి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఇల్లెందు పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్లోని అయితా వారి కల్యాణ మండపంలో జరిగిన ఆదివాసి జర్నలిస్ట్ రాష్ట్రస్థాయి సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కన్వీనర్‌గా ఇల్లెందుకు చెందిన సువర్ణపాక శోభన్‌బాబు (ఆంధ్రజ్యోతి) విలేకరి ఎన్నికయ్యారు. రాష్ట్రంలో వివిధ జిల్లాలకు చెందిన 29 మందిని రాష్ట్ర కో కన్వీనర్లుగా, జిల్లా కన్నీనర్లుగా నియమింపబడ్డారు. రాష్ట్ర కన్వీనర్‌గా సువర్ణపాక శోభన్‌బాబు, జిల్లా కో కన్వీనర్లుగా సనప భరత్, ముక్తి సాంబశివరావు, సువర్ణపాక రమేష్, వాసం నాగరాజు, దినేష్, పోశెట్టి, నీలగిరి అశోక్‌లు ఎన్నికవ్వగా, రాష్ట్ర కో కన్వీనర్లుగా సాగబోయిన పాపారావు, వెంగారి భూమయ్య, వూకె రమాకృష్ణ, బూర్క యాదగిరి, ఎట్టి క్రాంతి, గంట సాయిలు, లింగాల కిరణ్‌కుమార్, పూసం రాంబాబు, శేషగిరి, యదళ్లపల్లి శంకర్, క్రాంతి, పూనెం సుధాకర్, పూనెం ప్రదీప్, పొడుగు రాంబాబు, జనార్ధన్, కొరస వెంకటేశ్వర్లు, పాయం, రాజేంద్రప్రసాద్, మంగలం విశ్వంరావు, సున్నం వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

*సత్తుపల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, కిష్టారం, గ్రామానికి చెందిన సత్తుపల్లి లారీ అండ్ టిప్పర్స్ అసోసియేషన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జేష్ఠ లక్ష్మణరావుకు ఆదివారం ఎమ్మెల్యే కార్యంపు కార్యాలయంలో రూ.4 లక్షల 50 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేయడం జరిగింది. ఈ సందదర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఇటీవల లక్ష్మణరావు అనారోగ్యానికి గురవగా, లక్ష్మణరావును పరామర్శించడానికి వెళ్లిన సందర్భంలో ఆయన వైద్యానికి ఖర్చు అయిన కొంత నగదును ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ సిఫారసు మేరకు మంజూరు చేసుకోవాలని తెలియజేడంతో మంజూరైన రూ.4 లక్షల



50 వేల చెక్కును అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

## రూ. 10లక్షల చెక్‌ను అందజేసిన ఎంఎల్‌ఏ

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 4*

మండల పరిధిలోని నూతనకల్లులో పోటు రామారావుకు ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య రూ. 10లక్షల చెక్‌ను అందజేసారు. రామారావుకు ఇటీవల హైదరాబాద్‌లో మెరుగైన చికిత్సకు రూ. 50 లక్షలు ఖర్చు కాగా ఎంఎల్‌ఏ సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 10లక్షలు మంజూరి చేయించి ఆయన ఇంటికి వెళ్లి అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్, సర్పంచ్ శ్రీను, సహకార సంఘం ఉపాధ్యక్షుడు తూము వీరభద్రరావులు పాల్గొన్నారు.



## మిర్చి రైతులు తామర తెగులు పట్ల తస్మాత్ జాగ్రత్త

*కామేపల్లి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

మండల పరిధిలో నెమలిపురి,కొత్తలింగాల గ్రామంలో ఖమ్మం వ్యవసాయ సంచాలకులు ఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి బి తారాదేవి శనివారం పర్యటించి మిర్చి పంటలో ఉన్న తెగుళ్ళలకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేశారు. తామర పురుగుల నివారణకు పిప్రోనిల్ 2మిల్లి లీటరు లేదా స్పైన్ టోరం 1 మిల్లీలీటరు లేదా సైయాన్ ట్రానిలిప్రోల్ 1.2మిల్లి లీటరు లేదా స్పైనోశాడ్ 0.25మిల్లి లీటరు లేదా ఎసిటామిప్రిడ్0.2గ్రాములు లేదా థయాక్లోప్రిడ్ 0.6గ్రాములు లేదా ఇమామెక్టిన్కి బెంజోయేట్ 0.4గ్రాములు లీటరు నీటిలో కలిపి ఆకుల క్రింది బాగం తడిసేలా పిచికారి చేయాలి. మిరపలో నల్ల తామర పురుగు ఆశించడం గమనించడమైనది. నివారణకు జీవ నియంత్రణ శిలీంద్రాలైన బవేరియా బసియానా లేదా లెకనిసిలియం లెకాని 5గ్రాములు లేదా 5మిల్లిలీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. తామర పురుగులు గ్రుడ్లు పెట్టకుంటడా వేపనూనె 10000పిపిఎం 3మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగుల మందులు ఫిప్రోనిల్



0.2గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్+పిప్రోనిల్0.2గ్రాముల లీటరు నీటిలో కలిపి మార్చి 4రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. ఎకరానికి 10-15నీలంరంగు జిగుటు అట్టలట్టను ఏర్పరుచుకున్నట్లయితే తామర పురుగును ఉనికిని గమనించి నివారించవచ్చు. ప్రస్తుత వాతావరణ పరిస్దితులలో తెల్లనల్లి (క్రిందిముడత) ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు ఫెన్ ప్రోపాత్రిన్ 30ఇ.సి. 0.5 మిల్లి లీటరు లేదా ఇమామెక్టిన్కి బెంజోయేట్ 0.4గ్రాములు లేదా ఇధియాన్ 50శాతం ఇ.సి.3మిల్లిలీటరు లేదా ప్రోపార్జైట్ 2.5మిల్లి లీటరు లేదా క్లోర్ఫోఫెన్‌పైర్ 2మిల్లిలీటరు లేదా ఫెనాజాక్విన్ 2మిల్లిలీటరు లేదా డైఫెన్ థయూరాన్ 1.5గ్రాములు లేదా స్పై రోమైనిఫెన్ 1మిల్లి లీటరు లేదా మిల్‌బిమెక్టికన్కి1శాతం ఇ.సి. 0.65మిల్లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మిరపలో పొగాకు పురుగు నివారణకు థయోడికార్బ్ 1గ్రాము లేదా నోవల్యురాన్ 0.75 మిల్లి లీటరు లేదా ఫ్లూబెండామైడ్ 0.4గ్రాము మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ప్రస్తుతం బ్యాక్టిరియా ఆకుపచ్చ తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కాఫర్ ఆక్సీక్లోరైడ్ 30గ్రాములు, స్ట్రెప్టోస్ట్రెసైక్లిన్కి 1గ్రామును 10లీటర్ల నీటిలో కలిపి 10-15రోజుల వ్యవధిలో 2సార్లు పిచికారి చేయాలి. మిరపలో వేరుకుళ్ళు/ఎండు తెగులు సోకినట్లయితే నివారణకు 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపి పూర్తిగా తడిచేటట్లు పిచికారీ చేసుకోవాలి. పీఎం కిసాన్ పథకం కింద మిగిలిపోయిన రైతులందరూ ఈకేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి బి తారాదేవి, కొత్త లింగాల వ్యవసాయ విస్తరణాధికారి కె ప్రతిభ, రైతులైన తుమ్మలపల్లి వీరయ్య, రాయల కోటయ్య, రాయల విజయభాస్కర్, హెచ్చు రామబ్రహ్మం పాల్గొన్నారు.

## ప్రపంచ మృత్తిక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక దినోత్సవంను సోమవారం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి ఆదివారం తెలిపారు.మండల పరిధిలో గల 6క్లస్టర్ల రైతు వేదికలలో ప్రపంచ మృత్తికా దినోత్సవం సందర్భంగా ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అవగాహన సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నేడు కొత్త లింగాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

కొత్త లింగాలలో సోమవారం ఉదయం 10:30గంటలకు కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, సీఈవో గాదె నాగయ్య ఆదివారం తెలిపారు.పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతు సమన్వయ సమితి సభ్యులు పాల్గొనాలని వారు కోరారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు



*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి మందిరంలో గీతా జయంతి వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.హరే రామ నామాన్ని సంకీర్తన రూపంలో విశ్వాప్తంగా చేసిన మహనీయుడు సంకీర్తనాచార్య శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి 108వ,జయంతి వేడుకలను ఆయన స్మృతి మందరంలో జరిగాయి.ఈ సందర్భంగా తొలుత పాదపూజ ,అభిషేకం, సీతారామ రాధాకృష్ణ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం హనుమాన్ చాలీసా సంకీర్తన, భజన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టపర్తి శివాజి, నాగభూషణరావు, కేశగాని వెంకటేశ్వర్లు, నాగయ్య, నర్సింహాశర్మ, సాయికుమార్, నాగేశ్వరరవు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట సర్దార్ సార్వాయి పాపన్నగౌడ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి కెసిఆర్, తెరాస వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. హైద్రాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై శ్రీశ్రీ సర్దార్ సార్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు చేయుటకు జీవో పాస్ చేసిన నేపథ్యంలో పట్టణంలో గౌడ సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కెసిఆర్ చిత్రానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, రామకృష్ణ, వెంకటేష్, గణేష్, గోవింద్, వెంకన్న బాబు, శ్రీరాములు, సత్యనారాయణ, నరసయ్య, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*

మాజీ ముఖ్యమంత్రిదివంగత కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని అశ్వారావుపేటలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. స్థానిక భద్రాచలం రోడ్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రోశయ్య చిత్రానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు కొణిజర్ల ఉమా మహేశ్వరరావు, మండల సెక్రటరీ జల్లిపల్లి దేవరాజ్, కలకోటి లక్ష్మి నారాయణ, వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, సమయమంతుల మహేశ్వరావు, భోగేశ్వరావు, ఎస్‌విటి కొండ, కలకోటి సత్యనారాణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

*కల్లూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో ఖమ్మం జిల్లా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, మండలాల ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆదివాసులకు పోలీసుల ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

## -సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : సిఐ





కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 4

ఏజన్సీ ప్రాంతాలలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సింగరేణి సిఐ ఆరీఫ్ ఆలీఖాన్, కారేపల్లి ఎస్ఐ పి రామారావులు అన్నారు. సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లి పంచాయతీ పరిదిలోగల రంగురాళ్లబోడు గ్రామంలోని గిరిజన వృద్దులు 100 మంది, వూటవాగు గుత్తికోయలు 50 మందికి కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులను అందజేసారు. అటవీ ప్రాంతం ఉండటంతో పాటు చలితీవ్రత అదికం ఉండటంతో వారి ఆరోగ్య సంరక్షణకు సమారిటన్స్ ఫర్దీ నేషన్ స్వచ్ఛంధ సంస్థ సహకారంతో గిరిజన కుటుంబాలకు రగ్గులను అందచేసినట్లు తెలిపారు. ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు ఎస్ వారియర్, రూరల్ ఏసిపి బస్వారెడ్డి ఆదేశాల మేరకు రంగురాళ్లబోడులో జరిగిన సభలో వారు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నట్లు చెప్పారు. అత్యవసర సమయాల్లో పోలీసు సహకారం తీసుకునే క్రమంలో డయల్ 100 సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో ఆదుకునేందుకు పోలీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు ఇతర అంశాలపై సంబంధిత అధికారుల ద్వారా ఏర్పాటు జరిగేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎస్ ఐ కిరణ్‌కుమార్, రేలకాయలపల్లి సర్పంచ్ బానోతు సక్రాం, ఉపసర్పంచ ఈసాల విజయ, ఎంపిటిసి ధర్మసోతు శంకర్, ఊటవాగు గుంపు పెద్ద మడకం సమ్మయ్య, స్వచ ్ఛంధ సంస్త సబ్యులు రాంకుమార్ పాల్గొన్నారు.

## వైద్యులు లేక మూతపడిన పశువైద్యశాల



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 4

సింగరేణి మండలం సీతారాంపురం గ్రామంలో గల పశువైద్యశాలలో వైద్యులు లేక గత రెండు నెలలుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ ప్రాంతాంలో సుమారు 23 గ్రామాలకు చెందిన రైతులు ప్రతి నిత్యం పశువులు, గొర్రెలు, మేకలకు వైద్యం చేయించుకునేందుకు వస్తుంటారు. వైద్యశాలలో పనిచేయాల్సిన వైద్యులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై జిల్లా పశువైద్యాధికారికి తెలిపినా ఎవరూ పట్టించుకోవడం లేదని తెలిపారు ఇప్పటికైనా అదికారులు స్పందిస్తూ పశువైద్యుడ్ని ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరుతున్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పోడు భూములకు పట్టాలు

## సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా




కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బాసిత్‌నగర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన వినుకొండ గోపి 22వ, వర్దంతి సభలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.... తరతరాలుగా పోడు భూముల సాగు చేస్తున్న గిరిజన ,గిరిజనేతర పేద రైతులకు పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. 2006లో వచ్చిన అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి పేద రైతుకు హక్కుపత్రం వచ్చేంత వరకు పోరాడుతామని ఏజన్సీ ప్రాంతంలో ఖమ్మం, భద్రాద్రి, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులందరికి పట్టాలివ్వాలని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం జాప్యం వల్ల గిరిజనుల మధ్య ఫారెస్ట్ వాళ్ళ మధ్య అనేక గొడవలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటివరకు సేద్యంలో ఉన్న ప్రతి రైతుకు హక్కు కల్పించాలని అన్నారు. సర్వేను నిష్పక్షపాతంగా జరగాలని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా రైతాంగ సమస్యలు, అసంఘటితం కార్మికుల సమస్యలు, ప్రజా పోరాటాలు ద్వారా సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు బాదావత్ శ్రీను, ఉపతల వెంకన్న, గుండా వెంకట్‌రెడ్డి, సకినాల శ్రీను, కె. నర్సి రెడ్డి, ఏ. రాజశేఖర్, వినుకొండ నాగేశ్వరరావు, కొండేటి గోపి, మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం





కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

ముచ్చర్ల, జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇమేజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఆదివారం నిర్వహించారు. ఇమేజ్ హాస్పిటల్ వైద్య బృందం ఆర్థోపెడిక్ విభాగంలో సీనియర్ డాక్టర్ గుడారు జగదీష్, గుడారు కార్తీక్, కార్డియాలజీ విభగంలో కార్తీక్ తుమ్మల, జనరల్ మెడిసిన్ విభాగంలో దినేష్ సుంకర తమ సేవలను అందించారు. ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముచ్చర్ల ,జాస్తిపల్లి గ్రామాల పరిసర ప్రాంతాల నుంచి సుమారు 600మంది వైద్య సేలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తీక్ తుమ్మల మాట్లాడుతూ... ఇమేజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని సరైన అవగాహన, వ్యాయమం లేకపోవడం వల్లే గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని, ఈ ఉచిత వైద్య శిబిరంలో వాటిపై అవగాహన కల్పించి, సలహాలు, సూచనలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. సీనియర్ ఆర్థోపెడిక్ డాక్టర్ గుడారు జగదీష్ మాట్లాడుతూ....100లో 60శాతం మంది ఆర్థోపెడిక్ సమ్యలతో బాధపడుతున్నారని సరైన పోషకాహారం, వ్యాయామం లేకపోవడం వల్ల ఈ ఇబ్బంది తలెత్తుతుందన్నారు. ఈ శిబిరంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పీఏసీఎస్ చైర్మన్ టి. చిదంబరరావు, ఆర్ఎంపీ వైద్యులు, సైన్స్ ఉపాధ్యాయుడు పెసర ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, స్కాట్ పాల్గొన్నారు.




## తిరుమల టెంట్‌హౌస్‌ను ప్రారంభించిన జైపాల్



వైరా, డిశెంబర్04, ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీలో 14వ వార్డు నందు దళిత బంధు పథకంలో భాగంగా టెంట్‌హౌస్‌ను వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల టెంట్‌హౌస్ దినదినాభివృద్ధి చెందాలని, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దళిత బంధు పథకం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆశీస్సులతో ఈ తిరుమల టెంట్‌హౌస్‌ని ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా తిరుమలరావు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రాబోయే రోజుల్లో ఇలాంటి పథకాలు రాష్ట్రవ్యాప్తంగా అమలు కావాలంటే మూడోసారి కెసిఆర్‌ని దీవించాలని కెసిఆర్‌కి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వైరా ఎంపిపి వేల్పుల పావని, దిశా కమిటీ సభ్యులు మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, తిరుమల టెంట్‌హౌస్ లబ్దిదారులు పమ్మి తిరుమలరావు, వైరా మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, ఏదునూరి శ్రీను, వైరా మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు కారుకొండ బోస్, కర్లకంటి శ్రీను, ధీరావత్ వెంకటేశ్వర్లు, హనుమనాయక్ పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్పల మహాపడిపూజ



కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 4

సింగరేణి మండలం వెంకటియాతండాలో గురుస్వామి బాను స్వామి ఆధ్వర్యంలో శనివారం రాత్రి అంగరంగ వైభవంగా మహాపడిపూజ, అగ్నిగుండం కార ్యక్రమం నిర్వహించారు. ఈ పడిపూజకు తెలంగాణ రాష్ట్ర ఇన్‌కంటాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్ లాల్ ముఖ్యఅతిదిగా పాల్గొని పడిపూజ కార్యక్రమంలో పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వాములు, గ్రామస్తులు ఐటి కమీషనర్‌కు అపూర్వ సా ్వగతం పలికారు. సుమారు 2 గంటల పాటు నిర్వహించిన పూజా కార్యక్రమాలను ప్రవీణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అభిషేకాలు, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వందలాది మంది గ్రామస్తులు అయ్యప్పస్వాములు శరణుఘోషతో భకి ్త శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా వందలాది మంది స్వాములు స్తానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అగ్నిగుండం కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల తెరాస అద్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రదాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ ఆత్మకమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఎంపిటిసిలు ఉమాశంకర్, మూడు జ్యోతిమోహన్, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు. చివరగా సన్మాన కార్యక్రమం

# ఇక నుంచి ఈ కేవైసీ చేయించుకున్న రైతులే ఋణానికి అర్హులు

*కల్లూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి, పెద్దకోరుకొండి, చెన్నూరు, కల్లూరు మండలాల్లోని తదితర గ్రామాల్లో ఆదివారం వ్యవసాయ అధికారులు రూప ఆధ్వర్యంలో రైతుల వద్దకు వెళ్ళి వారికి ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి, ఇక నుండి రైతులు ఈ కేవైసి ఆధార్ కార్డుకు జత చేయించినట్లైతేనే అట్టి రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రూ. 2 వేలు ఋణం వారి వారి ఖాతాల్లోకి వస్తాయని, ఈ కేవైసి ఆధార్‌కు జత చేయకుంటే ఇక నుండి వచ్చే రూ. 2 వేలు ఋణం పొందరని వ్యవసాయ అధికారులు రూప, ఏడిఏ యు. నరసింహారావు రైతులకు సూచించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క రైతు గమనించి వెంటనే ఆధార్‌కార్డు వెంట తీసుకుని వెళ్ళి ఆయా గ్రామాల రైతు వేదికల వద్దకు వెళ్ళి ఏఈఓలను సంప్రదించాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రూప, ఏడిఏ



యు. నరసింహారావు, ఏఈఓలు నరేష్, వెంకటేష్, దీపిక, మండలంలోని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వానికి లబ్దిదారులే అండగా నిలవాలి

## -రకరకాల ముసుగులో వస్తున్నవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి
## -నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లుగా ఏర్పాటు చేయడమే ధ్యేయం

### -ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య

*తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 4*

ప్రభుత్వం నుండి లబ్దిపొందిన లబ్దిదారులు ప్రభుత్వానికి అండగా నిలవాలని రకరకాల ముసుగులో ప్రజల ముందుకు వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్య కోరారు. ఆదివారం మండల పరిధిలోని నూతన్‌కల్ సర్పంచ్ తూము శ్రీనివాసరావు గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో మంజూరి చేయడం జరిగిందని, ఆర్ అండ్ బి నిదులతో నియోజకవర్గంలో గుంతలు లేకుండా రోడ్లు నిర్మించటమే తన ఏకైక లక్ష్యమన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో రోడ్డు భవనాల శాఖకు రూ. 67 కోట్లు మంజూరి కాగా అందులో తల్లాడ మండలానికి రూ. 19 కోట్లు,కల్లూరుకు రూ. 17



కోట్లు. పెనుబల్లికి రూ. 9 కోట్లు, సత్తుపల్లికి రూ. 13 కోట్లు , వేంసూరుకు రూ. 2 కోట్లు చొప్పున మంజూరి కాగా ప్రస్తుతం పెనుబల్లి మండలంలో రూ. 11 కోట్లుతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. అయితే సంక్రాంతి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి మంత్రి వేముల ప్రశాంతరెడ్డిచే శంకుసా ్థపన కార్యక్రమం ఏర్పాటుచేస్తానని స్పష్టం చేసారు. అలాగే పంచాయతీ రాజ్ ఆధ్వర యంలో చేపట్టే పనులకు కూడా ప్రతిపాదనలు పంపటం జరిగిందని, వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరి అవుతాయని చెప్పారు. ప్రభుత్వం నుండి లబ్దిపొందిన లబ్దిదారులే ప్రభుత్వానికి ప్రచార కార్యదర్శులుగా ఉండటమేగాక ధర్మకర్తలుగా ప్రభుత్వానికి అండగా నిలవాలని భవిష్యత్‌లో కూడా నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా స్పెషల్‌గ్రాంటు నిదులను కూడా తీసుకవచ్చి నియోకవర్గాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని సండ్ర హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 1005 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు, సిఎం రిలీఫ్ ఫండ్ కింద 3565 మందికి రూ. 17 కోట్లు పంపిణీ చేసిన ఘనత కెసిఆర్ ఆధ్వర్యంలో తనకే దక్కిందని వెల్లడించారు ఈ కార్య క్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరి, దూపాటి భద్రరాజు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి, తాహశీల్దార్ గంటా శ్రీలత, గిర్దావర్ శ్రీనివాసాచారి, రెడ ం వీరమోహన్‌రెడ్డి, డి వెంకట్‌లాల్, మువ్వా మురళి, కేతినేని చలపతి, తూము వీరభద్రరావు, పాల్గొన్నారు.

# బానుచందర్ వల్లే తెలుగు పరిశ్రమకు వచ్చా

## దాసరి మరణానంతరం సేవా కార్యక్రమాలు అభినందనీయం: హీరో సుమన్

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 4*

తెలుగు సినిమా పరిశ్రమకు వన్నె తెచ్చిన ఘనత దివంగత దాసరి నారాయణరావుకు దకు ్కతుందని ప్రముఖ సినీ హీరో సుమన్ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని అన్నారుగూడెంలో దాసరి నారాయణరావు-దాసరి పద్మ స్మారక కళావేదికను ప్రారంబించిన అనంతరం మాట్లాడుతూ దాసరి నారాయణరావును తాను గురువుగా భావించానిని ఆయన మరణానంతరం అన్నారుగూడెంలో ఆయన స్మారకార్థం కార్యక్రమాలు ఏర్పాటుచే యడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు. మనిషి జీవించి ఉన్నపుడే



పటి ్టంచుకోని ప్రస్తుత పరిసి ్థతుల్లో ఆయన మరణానం తరం పాఠశాలల్లో కళావేదిక ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు తాను తెలుగు పరిశ్రమకు రావటానికి భాను చందర్ కారణమని ఆనాడు కరాటే,కుంగ్‌పూల్లో ఇద్దరం కలసి పనిచేసామని తన 45 సంవత్స రాల జీవిత కాలంలో వంద సినిమాల్లో హీరోగా,మరో 100 సినిమాలలో నటుడిగా నటించానని తనకు దాసరితో సినిమాలు తీసే అవకాశం రాలేదని అన్నారు. ప్రతి విద్యార్ధికి తల్లిదం డ్రులకంటే గురువు ఉపాధా ్యయుడేనని గురువుల ఆశీర్వాదంతోనే విద్యార్థులు ఉన్నతి స్తితికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి కొమ్మినేని వెంకటేశ్వర్లు అద్యక్షత వహించగా కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు, సర్పంచ్ మారెళ్ల మమత, విష్ణుమోహన్‌రావు, ఎస్ఐ పి సురేష్, దామోదర ప్రసాద్, గుమ్మా నరేష్, తీగుళ్ల శ్రీను, ఎంపిటిసి బాగ్యమ్మ, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీను, పాల్గొన్నారు.

# రేగళ్ల కుటుంబసభ్యులను పరామర్శించిన ఎంపి నామా

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 4*

తెరాస లోక్‌సభ పక్ష నేత ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు ఆదివారం తల్లాడ మండలం గంగదేవిపాడులో తల్లాడ సొసైటీ చైర్మన్ రేగళ్ల సత్యం మాతృమూర్తి రేగళ్ల నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం తెలిపారు. నరసమ్మ కుటుంబసబ్యులను ఎంఎల్ఏ సండ్ర వెంకట వీరయ్యతో కలసి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్‌చైర్మన్ రాయల శేషగిరిరావు, జి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వీరమోహనరెడ్డి, దొడ్డా శ్రీను, వెంకట్‌లాల్, కె నరసింహారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, శేషయ్య, భద్రరాజు, దిరిశాల దాసురావు, తూము వీరభద్రరావు, వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, సింహాద్రి యాదవ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.




# రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం



*పెనుబల్లి, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

పెనుబల్లి మండల బిజేపి అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి నియోజకవర్గ ఇంఛార్జి కనగాల వెంకట రామయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజేపి గెలవబోతుందని, టీఆర్ఎస్‌కు బిజేపియే ప్రత్యామ్నాయ శక్తిఅని, తెలంగాణ ప్రజానీకం బిజేపికి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని, బిజేపి శ్రేణులు ఆ దిశగా కృషి చేయాలని శ్రేణులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటుందని విమర్శించారు. జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ ఇకపై కేసీఆర్ కల్లబొల్లి కబుర్లు తెలంగాణ ప్రజానీకం నమ్మే స్థితిలో లేరన్నారు. కేసీఆర్ సర్కార్‌కు చరమగీతం పాడటం ఖాయం అన్నారు. ఈ సందర్భంగా నూతన బిజేపి పార్టీలో చేరిన, వారికి కనగాల వెంకటరామయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, మండల ప్రధాన కార్యదర్శి రాము, పేర్ల మహేష్, చారి, రమేష్, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పార్టీలో నూతనంగా చేరిన నవీన్, ఏరుగట్లకి చెందిన తర్లికొండ మోహన్‌రావు, చిట్టిమళ్ళ మొగిలి, లంకపల్లికి చెందిన జక్కుల జోసెఫ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ కమిటీ పరామర్శలు



*కల్లూరు, డిసెంబర్ 04, ప్రభాతవార్త*

కల్లూరు మండల బిసి సెల్ నాయకులు గుండ్ల పుల్లారావు కుమారుడు గుండ్ల విక్రమ్ సాయి ఇటీవల హైద్రాబాద్‌లో రోడ్డు ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్‌తో కలిసి పుల్లయ్య బంజర్ రోడ్డులోని వారి స్వగృహమునందు పరామర్శించారు. అనంతరం ఈ విషయాన్ని ఫోన్లో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్‌కు తెలపగా పరామర్శించి, రోడ్డు ప్రయాణం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ టిపిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కీసర శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి జిల్లెళ్ళ కృష్ణారెడ్డి, ప్రచార కమిటీ నాయకులు బొడ్డు కృష్ణ, కాంగ్రెస్ నాయకులు తోట జనార్ధన్, తేళ్ళూరి కృష్ణ, జినుగు భాస్కరరావు, పోతురాజు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 4*

మల్లారానికి చెందిన కొమ్మినేని వెంకటేశ్వర్లు పురుగుమందు తాగి ఆత్మహ త్యాయ త్నానికి పాల్పడ్డారు. రహదారి విషయంలో తనను ఇబ్బ ందులకు గురిచేస్తు న్నారని ఆరోపిస్తూ పురుగు



మందు సేవించగా కుటుంబసబ్యులు 108లో ఖమ్మం తరలించారు. ఆదివారం ఉదయం ఇరువర్గాల మధ్య ఘర్షణ కూడా జరిగినట్లు తెలిసింది.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి: ఎంపి నామా

*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఎంపి, లోక్‌సభపక్ష టిఆర్ఎస్ నేత నామా నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం రాజేశ్వరపురం గ్రామం నందు దాదాపు రూ.25 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న

పిఏసిఎస్ భవనం, గోదాం నిర్మాణ పనులకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డితో కల్సి ఆయన శంఖుస్థాపన చేసారు. ఆతర్వాత గ్రామానికి చెందిన దండా కిషన్‌రావు, స్వరూపారాణి దంపతుల కుమారుడు దుర్గాచరణ్, హేమంత్‌సాయి నూతన దంపతులను ఎంపి నామా నాగేశ్వరరావు

ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని చెరకు తోటలను ఎంపి నామా నాగేశ్వరరావు పరిశీలించారు. అలాగే, మంద్రాజుపల్లి గ్రామం నందు తాటికొండ సీతారామయ్య జ్ఞాపకార్థం నిర్మిస్తున్న నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయం భవన నిర్మాణ పనులకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల



నాగభూషణం, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నలమల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపలి ్ల మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపలి ్ల పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివారావు, నేలకొండపలి ్ల పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ సూరపనేని రామకృష్ణ, రాజేశ్వరపురం పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, వైస్‌చైర్మన్ అడపాల రవీందర్, రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య, ఎంపిటిసి మెంబర్ జటంగి చంద్రమ్మ, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, దండా రంగయ్య, జటంగి వెంకన్న, బోనగిరి కిరణ్, మంకెన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారులకు అన్నదానం



*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 31వ,రోజు ఆదివారం పడిపూజ నిర్వహించారు.దగ్గుపాటి సైదులు, సుజాత వారి కుమార్తె మేఘన ,కన్నమాల వెంకన్న, బాయమ్మ అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో పడిపూజ ,అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్య, కన్నమాల రాంబాబు, భాగం రామారావు, కన్నమాల వెంకటేశ్వర్లు, కామా వెంకటేశ్వర్లు, తాతా నరేష్, గొట్టం మురళి, గుగ్గిళ్ళ రవి, కాశీబోయిన నవీన్, తిరుపతయ్య, దుంపటి ఉపేందర్, నిఖిల్, సతీష్, బంజర వెంకన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ముచ్చర్ల పంచాయతీలో బ్యాగ్ ఫిల్లింగ్ పనులు



*కామేపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
ముచ్చర్ల గ్రామ పంచాయితీలో నర్సరీలో మొక్కలు పెంచుటకు గాను బ్యాగ్ ఫిల్లింగ్ పనులను ఆదివారం నిర్వహించారు.అట్టి పనులను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ప్రారంభించారు.నర్సీ పనులను ముమ్మరంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. హరితహారంలో పంచాయతీని ఆదర్శంగా నిలపడమే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల నిర్వహణ వివరాలు



*భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో ఈ నెల 5 నుండి పట్టణంలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని మాజి జిల్లా వక్ఫ్ బోర్డు కమిటి సభ్యులు మహ్మద్ షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 5న దర్గ అజరత్ సిరాజుద్దిన్ ఔలియా గంజ్ మసీదులో గందం జరుగును. 7న హైదరాబాద్ చౌరస్తా ఈద్గా ఆవరణలో దర్గా అజరత్ హాజివుల్ రెహమాన్ గందం ఊరేగింపు ఇస్లాంపుర మసీద్ నుండి బయలుదేరును, ఈ నెల 8న ధర్గా అజరత్ జమాల్ బహార్ గందం ఊరేగింపు గంజ్ మసీద్ నుండి ప్రారంభమై ఖాజమహల్లా దర్గా వరకు జరుగును, 9న దీపారాధన, కిసాన్‌నగర్‌లోని ధర్గా అజరత్ బురానుద్దిన్ ఔలియ గందం ఊరేగింపు గంజ్ మసీద్ నుండి బయలుదేరును ఈ నెల 10న దీపారాధన ఉంటుంది. 11న హైదరాబాద్ చౌరస్తాలోని దర్గా అజరత్ సౌంటేపీర్ గందం ఊరేగింపు ఆర్బినగర్ ఇబ్రహీం ఖాద్రి ఇంటి నుండి బయలుదేరును, ఈ నెల 12న దీపారాధన ఉంటుంది. ఇట్టి ఉర్సు ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లిస్తారు. ఉర్సు ఉత్సవాలు జరుపుటకు ధర్గాల వద్ద భక్తుల సౌకర్యాదర్ధం శానిటేషన్, లైటింగ్, నీటి వసతులు ఏర్పాటు చేయాలని మహ్మద్ షరీఫ్ పురపాలక సంఘం కోరింది.

## నేడు బీబీనగర్‌కు కోదండరాం రాక

*బీబీనగర్, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల కాలుష్యకారక పరిశ్రమలను తొలగించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సోమవారం తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ జన సమితి రాష్ట్ర అద్యక్షులు ప్రొఫెసర్ కొదండరాం విచ్చేసి సంఘీభావం తెలుపనున్నట్లు కాలుష్య నిర్మూలన సమితి నాయకులు చెరుకు బాస్కర్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏఎన్ డిఫెన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఉచిత శిక్షణ

*భువనగిరి, డిసెంబర్ 04 ప్రభాతవార్త :*
ఏఎన్ డిఫెన్స్ అకాడమీ ఆద్వర్యంలో ఎస్ఎస్‌సి, జిడి కానిస్టేబుల్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఎస్ఎస్‌బి, ఐటిబిపి, అసా ్సం రైఫిల్స్ కోచింగ్‌లకు ఉచిత ఎక్జామ్ కోచింగ్ నిర్వహించబడుతుందని డైరెక్టర్స్ నవీన్, అశోక్‌లు ఆదివారం తెలిపారు. అడ్మీషన్లు ప్రారంభం ఈ నెల 5 నుండి 15 వరకు తీసుకోబడుతాయని, తరగతులు ఈనెల 16న ప్రారంభించ బడతాయని, రాంనగర్ భువనగిరిలో సంప్రదించాలని వివరాలకు 6305390158, 6005268030 నెంబర్లను సంప్రదించాల న్నారు.




## ఘనంగా మల్లు నందిని జన్మదిన వేడుకలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
రాష్ట్ర సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని జన్మదినోత్సవం వేడుకలు ఆదివారం నేలకొండపల్లి నందు యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్తడ్‌కేక్‌ను యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీకట్‌చేసి అందరికి పంచారు. అనంతరం స్థానిక పిహెచ్‌సిలో రోగులకు ఆయన పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్, మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, మండల కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ నాయకులు జిల్లపల్లి నాగేశ్వరరావు, సూరేపల్లి రవి, మామిడి కృష్ణ, భూక్య రవి, పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాద్, పెద్దపాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రాస్తారోకో




*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
అసంఘటితరంగ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం నేలకొండపలి ్ల నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కమిటి కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, సంఘం నాయకులు కటకం శ్రీను, దాసరి వంశీ, కటకం రామారావు, పేరం శ్రీను, రాము, మేకల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలక్టర్



*నేలకొండపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:*
ఆచార్లగూడెం, ముజ్జుగూడెం గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ మధుసూదన్, డిసివో విజయలక్ష్మి, జేడి విజయనిర్మల, మండల తహసీల్దార్ దార ప్రసాదు, మండల ఏవో ఎస్‌వికే నారాయానరావు, సివిల్ సప్లయ్ ఆరై మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో మార్పురావాలి

**- ఉపాధ్యాయులంటే మేధావులు**

**- యూటీఎఫ్ జిల్లా మహాసభల్లో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**-విద్య ఖరీదైన సరుకుగా మారింది**

**- ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలి**

**- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**




*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్04:*
విద్యావ్యవస్థలో మార్పురావాలని, అప్పుడే సమాజంలో కూడా మార్పువస్తుందని, రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యంపైనే ప్రత్యేక దృష్టిపెట్టిందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 4వ జిల్లా విద్యావైజ్ఞానిక మహాసభలో పాల్గొని మాట్లాడారు. మన ఊరు మనబడి పేరుతో సీఎం కేసీఆర్ వేలకోట్లు వెచ్చించి విద్యారంగాన్ని అభివృద్ధిచేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. అనేక పాఠశాలల్లో మౌళికవసతుల కల్పనకు కృషిచేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులంటే మేధావులని, ప్రతీఒక్కరు చిత్తశుద్ధితో విద్యావ్యవస్థలో మార్పువచ్చే విధంగా పనిచేయాలన్నారు. మన మైండ్సెట్ మారితేనే పబ్లిక్ మైండ్సెట్ మారుతుందన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయని, ప్రభుత్వపాఠశాలలు అద్భుతంగా తయారవుతున్నాయన్నారు. సీపీఎస్ అంశాన్ని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళతాన న్నారు. అనంతరం ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని, నూతన విద్యావిధానం ద్వారా విద్య సామాన్యులకు అందదని, విద్య కార్పొరేటీకరణ వేగంగా జరిగి ఖరీదైన సరుకుగా మారుతుందన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ అమలుచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీచేయాలని, ప్రతిపాఠశాలలో పారిశుద్య సిబ్బందిని నియమించాలన్నారు. పీఆర్సీలో పెంచిన ఏజెన్సీ అలవెన్సు జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. తొలుత మణుగూరు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం యూటీఎఫ్ జెండా ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కిషోర్సింగ్, ఎన్.కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జీవీ.నాగమల్లేశ్వరరావు, గొప్ప సమ్మారావు, మురళీమోహన్, వరలక్ష్మీ, వెంకటేశ్వర్లు, జయరాజు, రాము, స్వర్ణజ్యోతి, పద్మారాణి, గంగాధర్, వీరస్వామి, దాసు, మురళీమోహన్, శ్రీనివాస్, బిక్కు, వీరేశ్వరరావు, సంధ్యారాణి, మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, దోసపాటి వెంకటేశ్వరరావు, పి.హరిబాబు, కారం సీతారామయ్య, మీరాహుస్సేన్, భాస్కర్రావు, ఇంద్రసేనారెడ్డి, రాజా, సూర్యనారాయణ, వెంకన్న, రాంబాబు, విజయభాస్కర్, రాజారావు, కాంతారావు, కిరణ్శ్రీనివాస్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.




## మణికంఠస్వాములకు శుభవార్త !

**-భద్రాచలం డిపో నుండి శబరిమలై వరకు బస్సులు అద్దెకు ఇవ్వబడును**

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాచలం డిపో నుండి శబరిమలై వెళ్ళే భక్తుల కొరకు ప్రత్యేక బస్సులు అద్దెకు ఇవ్వబడునని భద్రాచలం డిపో మేనేజర్ రామారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. బస్సు బుక్ చేసుకున్న వారికి పదిశాతం రాయితీ కల్పిస్తామన్నారు. శబరిమలైలో దర్శనం కూడా ఆర్టీసీ వారిచే చేయించబడునని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులను శబరిమల యాత్రకు బుక్ చేసుకొని మధ్య మధ్యలో వివిధ పుణ్యక్షేత్రాలు దర్శనం చేసుకోవచ్చని పేర్కొన్నారు. సీట్లకు అదనంగా ఇద్దరు వంటమనుషులు, ఇద్దరు మణికంఠస్వాములు, ఒక గురుస్వామి ఉచితంగా ప్రయాణం చేయడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. విహారయాత్రలకు, వివాహదిశుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇస్తామని ప్రయాణికులందరు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆదరించాలని డిపో మేనేజర్ రామారావు కోరారు. మరిన్ని వివరముల కొరకు అల్లం నాగేశ్వరరావు, ఫోన్ నెంబర్: 8555867140, 9959225987 లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

# భద్రాచలంలో క్రికెట్ క్రీడా సంబురోత్సవాలు

**-27వ వసంతంలో అడుగుపెడుతున్న నెహ్రూ కప్పు**

**-ఈ సారి తాళ్ళూరి భారతీదేవి జ్ఞాపకార్ధం ప్రైజ్ మనీ**



*భద్రాచలం, ప్రభాతవార్త :*
మారుమూల ప్రాంతం భద్రాచలం నుండి జాతీయస్థాయి వరకు క్రీడాకారులను తయారుచేసి ఈ క్రీడా మైదానం నుండే ఎదగటం ఎంతో గొప్ప విషయం అని, గతంలో మేము ఇంటర్ చదివే రోజుల్లో ఇదే క్రీడా మైదానంలో నేను, నా సోదరుడు ఈ గ్రౌండ్లో ఆడుకునే వాళ్ళం అని, అప్పుడు అసలు ఏ వసతులు లేవని ఇప్పుడు చాలా అద్భుతంగా ఉంది అని అమెరికా తెలుగు సంఘం (తానా) మాజీ అధ్యక్షులు, ఎన్నారై ప్రతినిధి తాళ్లూరి జయశేఖర్ అన్నారు. అదే విధంగా క్రీడాకారులను ఉత్సాహ పరుస్తూ భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్యాదవ్ బౌలింగ్ చేశారు. మొదటి ప్రారంభ రోజున ఫ్రెండ్లీ మ్యాచ్, దేవస్థానం జట్టు తలపడనున్నాయని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు వాతాడి దుర్గా అశోక్, తోటమల్ల బాలయోగి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దాట్ల శ్రీనివాసరాజు, అట్లూరి శ్రీధర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రీడా అభిమానుల కొరకు అన్ని ఏర్పాట్లు చేశారని, వారి మాటల్లో భద్రాచలంలో మా ఆధ్వర్యంలో ఈ నెహ్రూ కప్ నిర్వహణ జరగటం చాలా సంతోషంగా ఉందని నిర్వాహక కమిటీ తెలియజేసింది. ఈ నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు 27 సంవత్సరాలలోకి అడుగుపెడుతుందని అన్నారు. ఈ సంవత్సరం తాళ్ళూరి భారతీదేవీ జ్ఞాపకార్ధంగా క్రికెట్ విజేతలకు ప్రైజ్మనీ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా భద్రాచలం తహసీల్దార్ శ్రీనివాస్యాదవ్, భద్రాచలం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజురెడ్డి, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ వి.వి.ఎన్.రావు , తాళ్లూరి జయశంకర్, పిఏసి చైర్మన్ బూర్గంపహాడ్ శ్రీనివాస్, తాళ్లూరి వంశీ, సిపిఎం వెంకటరెడ్డి, టివైఎస్ఆర్సిపి కొల్లు వెంకటరెడ్డి, దేవస్థానం డిఈ, లాయర్ తిరుమల రావు, నెహ్రూ కప్పు టోర్నమెంట్ పిఆర్ఓ గుమ్మడవు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్, కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్, వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్ సెల్ : 8008003364
బ్యూరో చీఫ్ సెల్ : 9059102555